సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 23 మార్చి 2024 : పేజీలు 12

## జలమండలిలో ప్రపంచ
# నీటి దినోత్సవ వేడుకలు

● ముఖ్య అతిథిగా హాజరైన పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ ● నేటి నుంచి 28 వరకు అవగాహన కార్యక్రమాలు ● నగరంలో తాగునీటికి కొరత లేదు- ఎండీ సుదర్శన్ రెడ్డి




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జలమండలిలో ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాయంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి.. పుం పాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. దానకిశోర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్ సర్వే యాప్, నేటి నుంచి ఈ నెల 28 వరకు నిర్వహించనున్న అవగాహనా కార్యక్రమాలకు సంబంధించి కరపత్రాల్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడు తూ.. హైకోర్టు ఆదేశాల మేరకు నగరంలో ఇంకుడు గుంతలపై సర్వే చేప ట్టాలన్నారు. ఇంటింటికీ వెళ్లి తనిఖీ చేయాలని అధికారుల్ని ఆదేశించారు. వీటి తనిఖీ కోసం నోడల్ ఆఫీసర్లను నియమించాలన్నారు.

మిగతా 2లో

## ఎల్‌బి నగర్‌లో చక చకా
# మారుతున్న జెండాలు

● బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌తో జత కలిపిన కార్పొరేటర్
● అదే దారిలో నాయకులు కార్యకర్తలు పయనం
● ఎంపి ఎన్నికలవేళ టిఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: తెలంగాణ ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మరియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి దీపా దాస్ మున్షి, ఉప ముఖ్య మంత్రి వర్యులు మల్లు బట్టి విక్రమార్క, మంత్రు లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు ల సమక్షంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ లో చేరినహస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ .జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిజెపి నుంచి గెలిచిన ఆమె అనంతరం టిఆర్ఎస్ లో చేరారు. టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ లో చేరానన్నారు.ఆమెతో పాటు కర్మన్ ఘాట్ అంజన్న ఆలయ మాజీ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్ , అఖిల భారత రాష్ట్ర గౌడ సంగం అధ్యక్షులు కురెళ్ల వేములయ్య గౌడ్ , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటగిరి శ్రీనివాస్ గౌడ్ , హనుమాన్ ఆలయ మాజీ డైరెక్టర్ చేగోని అశోక్ గౌడ్ , సీనియర్ నాయకుడు జై శంకర్ గౌడ్ లను కాంగ్రెస్ పార్టీ లో కలుపుకున్నారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు తదితరులు వున్నారు.

# స్వచ్ఛమైన చెరువుగా తీర్చిదిద్దడమే ధ్యేయం

దీప్తిశ్రీ నగర్ రేగులకుంట చెరువు సుందరీకరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీనగర్ కాలనీలోని రేగులకుంట చెరువు సుందరీకరణ, అభివృాఎద్ధి పనులను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శుక్రవారం పరిశీలించారు. సేల్స్ ఫోర్స్ కంపెనీ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా 1 కోటి 50 లక్షల వ్యయంతో రేగులకుంట చెరువు సుందరీకరణ పనులను చేపట్టను న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి కూపం లాంటి చెరువును స్వచ్ఛమైన

మిగతా 2లో

## బిఎన్‌రెడ్డినగర్‌లో థీమ్ పార్క్ పనులను
# పరిశీలించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ ఫేస్ –3 లో కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో హెచ్ఎండిఎ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న థీమ్ పార్క్ పనులను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు ఒక ఎకరం స్థలంలో అద్భుతమైన థీమ్ పార్క్ నిర్మించడం జరుగుతుందన్నారు. ఇందులో అద్భుతమైన బుద్ధుడి విగ్రహం, యోగ చేసుకోవడానికి స్థలం, ఓపెన్‌జిమ్, చిల్డ్రన్ ప్లే పార్క్, వాకింగ్ ట్రాక్, మూత్ర శాలలు, అద్భుతమైన గార్డెన్ నిర్మించడం జరిగిందన్నారు. ఇప్పటికి 90 శాతం పనులు పూర్తి అయ్యాయని, మిగతా పనులు పూర్తి చేసి త్వరలోనే పార్కును వినియోగం లోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, యువజన నాయకులు మునగాల రాఘవేందర్‌రావు, పోగుల రాంబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో

# కంటోన్‌మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డి ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కంటోన్మెంట్ అభ్యర్థులు శ్రీగణేష్ వేన్నెలగద్దర్ హాజరైనారుసార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ మరియు కంటోన్మెంట్ నియోజకవర్గ ఉప ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా మల్కాజిగిరి పార్లమెంటు కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృఎతస్థాయి కార్యకర్తల సమావేశం శుక్రవారం శ్రీగణేష్ ఆధ్వర్యంలో బోయిన్పల్లిలోని జయలక్ష్మి గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బోల్లి కిషన్ అధ్యక్షతన జరిగింది కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గారు మాట్లాడతూ కాంగ్రెస్ చేస్తున్న అభివృఎద్ధి పథకాలు గడపగడపకు తీసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు మీరు గమనించాలి ఆరోజు గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని పార్లమెంట్ సభ్యుడుగా మీరందరూ బలపరిచారు ఆ రోజు ఒక్క శాసనసభ్యులు కూడా పార్లమెంట్లో లేడు ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన మీరు ధైర్యంతో కలిసికట్టుగా మీరందరూ పనిచేసే గెలిపించారు కార్యకర్తలుకు ఈ సందర్భంగా తెలియజేస్తున్న మీ అందరి కృఎషి వలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గెలవడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేకంగా నన్ను మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గనికి ఎంపీగా పోటీ చేయాలని పంపించడం జరిగింది పార్లమెంట్ నియోజకవర్గం కార్యకర్తలే నా బలం నా బలగం అదే స్ఫూర్తితో మళ్ళీ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసే నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి గారి నమ్మకాన్ని నిలబెట్టి నా గెలుపే కానుకగా ఇద్దాం మీ అందరిలో సేవకురాలుగా పార్లమెంట్ నియోజకవర్గం లో గెలిచిన తర్వాత ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించి అభివృఎద్ధికి తోడ్పడుతూ బాటలు వేస్తూ మీ అందరితో కలిసి పని చేస్తానని మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఈ సభాముఖంగా మీకు హామీ ఇస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేష్,డి.బి దేవేందర్ ,జయప్రకాష్,బద్దం బలవంత్ రెడ్డిగారు,నరసింహం కన్నం,వినోద్ ,రామ్



కుమార్,సాంసంగ్ రాజు ,నరేందర్ రెడ్డి,జమీల్,యాదగిరి,కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# స్వచ్ఛమైన చెరువుగా తీర్చిదిద్దడమే ధ్యేయం

**మొదటి పేజి తరువాయి :** చెరువుగా తీర్చిదిద్దడమే ధ్యేయమని పేర్కొన్నారు.సమాజ హితం కోసం ఐటీ కంపెనీ ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయమని సాఫ్ట్ వేర్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. చెరువు సుందరీకరణ, అభివృఎద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సేల్స్ ఫోర్స్ కంపెని ప్రతినిధులు చైతన్య తాళ్ళూరి, రాము, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజశేఖర్, అవినాష్ ,కాశినాథ్ యాదవ్ , సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# జలమండలిలో ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలు



**మొదటి పేజి తరువాయి :**వీరంతా ఎప్పటికప్పుడు తనిఖీను పర్యవేక్షించాలని సూచించారు. ఎండీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. మన జీవితంలో నీరు ఎంతో ప్రాముఖ్యమైందన్నారు. హైదరాబాద్ నగరంలో ఎలాంటి నీటి కొరత లేదని పునరుద్ఘాటించారు. గతంలో సరఫరా చేసిన దాని కంటే.. ప్రస్తుతం అదనంగా 7 ఎంజీడీల నీరు అందిస్తున్నామని వెల్లడించారు. అవసరమైతే మరో 10 ఎంజీడీల నీరు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అందువల్ల ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రాబోయే రెండేళ్ల వరకు తాగునీటి ఎద్దడి లేకుండా నగరానికి సరిపడా నీటిని తరలించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. నగరంలో నేటి నుంచి 28 వరకు.. నీటి నీటి విలువ పౌరులకు తెలిపేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందులో పలు స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వామ్యమవుతున్నట్లు వివరించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ మాట్లాడుతూ.. నీరు అనేది పరిమితమైన వనరు అన్నారు. అలాంటి ముఖ్యమైన వనరును అత్యంత జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ, వాడకంలో అప్రమత్తంగా ఉండకపోతే.. నీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. భవిష్యత్తులో నీటిని సంరక్షించకపోతే తగిన మూల్యం చెల్లించుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్-2 స్వామి, ఆస్కి అధ్యాపకురాలు స్నేహలత, సీజీఎంలు, జీఎంలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ పంచలోహ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 132 డివిజన్ జీడిమెట్ల రిధిలోని రాఘవేంద్ర కాలనీలో శుక్రవారం శ్రీశ్రీశ్రీ పంచలోహ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసారు. అనంతరం కుత్బుల్లాపూర్ కైలాష్ హిల్స్ వాసులు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు గంగుల అంజలి యాదవ్, కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ఆలయ అభివృఎద్ధి కోసం విరాళాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మేయర్‌ను కలిసిన రాగిడి రజిత



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని వారి నివాసంలో శుక్రవారం మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ ఎం.పి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజినీ, వారి కుమార్తె, వారి సోదరి దంపతులు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రజిత మల్కాజ్గిరి పార్లమెంటు ఎన్నికల్లో తన భర్తకు మద్దతు తెలియజేయాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎం.పి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలువు కోసం సమన్వయంతో కృఎషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సబిత జలంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలంటూ సి.ఎం. రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేసిన యెగ్గే మల్లేశం

అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలంటూ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు,ఏమ్మెల్సీ యెగ్గే మల్లేశం ప్రత్యేకంగా ఆలేరు ఏమ్మెల్యే బీర్ల ఐలయ్యతోకల్సి సి.ఎం. నివాసంకువెళ్ళి సి.ఎం. రేవంత్‌రెడ్డినికల్సి వినతిపత్రం అందజేశారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేసిన గొల్ల,కురుమ కార్పొరేషన్‌నుంచి కురుమలను వేరుచేసి,ప్రత్యేక కురుమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని,కురుమలు అన్ని రంగాల్లో ఎంతో వెనుకబడి ఉన్నారని,కోకాపేట్‌లో నిర్మించిన దొడ్డి కొమురయ్య కురుమల ఆత్మగౌరవ భవనానికి మిగిలి ఉన్న పెండింగ్ పనులకోసం తగిన నిధులను విడుదల చేయాలని వారు సి.ఎం.కు విన్నవించారు. రాష్ట్రంలో యాదవులకంటే కురుమలే అధిక సంఖ్యలో ఉన్నారని,కురుమలు సామాజీకంగా,రాజకీయంగా,విద్యాపరంగా ఎంతో వెనుకబడి ఉన్నారని వారు గుర్తు చేశారు.

# 98వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలకు తరలిరండి

## ఈనెల 25 ,26, 27 తేదీలలో ఘనంగా నిర్వహణ ▸ వందమంది సాధు మహాత్ములతో వేదాంత జ్ఞాన ప్రబోధం ▸ హైదరాబాదు జిల్లా ఆర్యవైశ్య మహాసభ నేతల వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : 98వ శ్రీ సనాతన వేదాంత జ్ఞాన సభలు ఈనెల 25, 26, 27 తేదీలలో 100 మంది సాధు మహాత్ములతో నిర్వహిస్తున్నామని హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు స్వరాభి లక్ష్మణ్ గుప్తా, చైర్మన్ రెడ్డి శెట్టి చంద్రశేఖర రావు, కన్వీనర్ కాశెట్టి పాండు గుప్త లు వెల్లడించారు. ఈ జ్ఞాన సభలను జిల్లా ఆర్యవైశ్య మహాసభ, శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగాల ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం ట్రస్ట్, శ్రీ మలయాళ స్వామి భక్త బృఎందం ల సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని బాలాపూర్, ఆర్ సి ఐ రోడ్డులో మంచి స్కూల్ ప్రక్కన, ఎస్ పి ఆర్ శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం శ్రీ శ్రీ శ్రీ పరిపూర్ణానందగిరి స్వాములు, పూజ శ్రీ అసంఘానందగిరి స్వాముల తో కలిసి బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో వారు మాట్లాడారు. 1926 నుంచి జరుగుతున్న ఈ వేదాంత జ్ఞాన సభలు ఉమ్మడి రాష్ట్రంలో 32 ,76వ జ్ఞాన సభలు జరిగాయని తెలిపారు. నూతన తెలంగాణ రాష్ట్రంలో 98వ శ్రీ సనాతన వేదాంత ధ్యాన సభలు తమ ఆధ్వర్యంలో జరగడం గర్వకారణంగా ఉందని అన్నారు. 100 మంది సాధు మహాత్ములు కర్ణాటక, మహారాష్ట్ర, హరిద్వార్, రిషికేష్ ,ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాల నుంచి తరలివచ్చి మూడు రోజులపాటు నిర్వహించనున్నారని పేర్కొన్నారు. ఉదయం యజ్ఞాలు, మధ్యాహ్నం ఉపన్యాసం, సాయంత్రం ఉపన్యాసాలు యజ్ఞ పర్యవేక్షకులు మురుకుంట్ల రాజేశ్వర శర్మ నిర్వాహణలో జరగనున్నవని తెలిపారు. కార్యక్రమ రెండో రోజు ఉదయం ప్రత్యేకంగా స్త్రీల సభ ఉంటుందని చెప్పారు. ఇందులో మాతాజీలు, పీఠాధిపతుల ఉపన్యాసం ఉంటుందని వెల్లడించారు. బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ, శుద్ర వర్ణాల వారు పాల్గొన వచ్చునని తెలిపారు. వచ్చిన భక్తులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ జ్ఞాన సభలలో పాల్గొని జీవితాలను ఆనంద సుఖమయం చేసుకోవాలని, జ్ఞానము లేకుంటే మనుషులు పశువులతో సమా నమని వివరించారు. మహాత్ముల ద్వారా మనుషులు వేదాంత జ్ఞానం విని చరితార్థులు కావాలని చెప్పారు. ఈ సందర్భంగా వేదాంత జ్ఞాన సభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సభలకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలువునిచ్చారు. ఈ సమావేశంలో యజ్ఞ పర్యవేక్షకులు మురుకుంట్ల రాజేశ్వర శర్మ , కోఆర్డినేటర్స్ అల్లాడి నాగభూషణం, మ్యాడం దయాకర్ గుప్తా, మీడియా కమిటీ చైర్మన్ కే వెంకటేష్, మేరు కటకం శివకుమార్, ఒక్కళ్ళ సత్యం గుప్తా, చింతల్ గాడ్ శ్రీరామ్ గుప్తా, తాడేపల్లి వెంకటేశం గుప్తా, నాగమల్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది జాతీయ శతాధిక కవి సమ్మేళనం బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్: శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్, ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృఎతిక అకాడమీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ(పూర్వ) సభ్యులు, గుర్రం జాషువా కవి అవార్డు గ్రహీత, డా. బోయి భీమన్న జీవిత సాఫల్య పురస్కార గ్రహీత, అక్షర తపస్వి శ్రీ కత్తిమండ ప్రతాప్ గారి సారథ్యంలో ఏప్రిల్ 7 న అమలాపురంలో జరగనున్న కోనసీమ కవితోత్సవం ఉగాది జాతీయ శతాధిక కవి సమ్మేళనం బ్రోచర్ ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో శ్రీశ్రీ కళావేదిక నిర్వహిస్తున్న కార్యక్రమాలను కొనియాడుతూ తెలుగు సాహిత్యం పట్ల ఎంతో అభిమానంతో నిరంతర సాహితీ సేవలు చేస్తూ ఎవరివద్ద నుండి రూపాయి రుసుము తీసుకోకుండా ఇంతటి బృఎహత్తర సాహిత్య కార్యక్రమాలు ప్రతి నెలా నిర్వహిస్తూ ఎందరో నూతన కవులను ప్రోత్సహిస్తూ అక్షర సేద్యం చేస్తున్న శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ శ్రీ కత్తిమండ ప్రతాప్ సేవలను ప్రశంసించారు.



అదే విధంగా ఈ కార్యక్రమాల నిర్వహణలో ఎంతో ఉత్సాంగా పనిచేస్తున్న శ్రీశ్రీ కళావేదిక జాతీయ కల్చరల్ వింగ్ డైరెక్టర్ డేబా విజయ్ కుమార్ ను ప్రత్యేకంగా ఆయన అభినందించారు.

# బజాజ్ గ్రూప్ భారతీయుల సిఎస్ఆర్ కార్యక్రమాలకై 5,000 కోట్లు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : బజాజ్ గ్రూప్ రూ. 5 సంవత్సరాలలో సామాజిక ప్రభావ కార్యక్రమాలకు 5,000 కోట్లు, నైపుణ్యాభివృఎద్ధిపై దృఎష్టి సారించి, 'బజాజ్ బియాండ్' కింద గ్రూప్ యొక్క అన్ని కార్పొరేట్ సామాజిక బాధ్యత, స్వచ్ఛంద కార్యక్రమాలకు కొత్త గుర్తింపు. ఇది 2 కోట్ల మంది రేపటి యువతకు ప్రయోజనం చేకూరుస్తుంది. భారతదేశ వృఎద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ ద్వారా అందిస్తున్న ఉపాధి, వ్యవస్థాపక అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.సామాజిక బాధ్యత బజాజ్ కుటుంబం యొక్క వ్యాపారాలు, తరతరాలుగా దాని దాతృఎత్వ ప్రయత్నాలలో లోతుగా ముడిపడి ఉంది. గత 10 సంవత్సరాలలో, బజాజ్ గ్రూప్ కార్యక్రమాలకు 4,000 కోట్లు ఎక్కువగా నైపుణ్యం, విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, నీటి సంరక్షణ, అనేక ఇతర అభివృఎద్ధి రంగాలపై దృఎష్టి సారించాయి.బజాజ్ గ్రూప్ యొక్క మానవతా ప్రయత్నాలు అనేక సంస్థల ద్వారా అందించబడతాయి. జమ్నాలాల్ బజాజ్ ఫౌండేషన్, జంకీదేవి బజాజ్ గ్రామ వికాస్ సంస్థ, కమల్‌నయన్ బజాజ్ హాస్పిటల్, ఇతరులతో సహా, సంఘాలను ఉద్ధరించడానికి సాధికారత కోసం అవిశ్రాంతంగా పనిచేశాయి. భారతీయులందరి కోసం అభివృఎద్ధి చెందుతున్న మరియు సమగ్ర భవిష్యత్తును రూపొందించడానికి గ్రూప్ దృఎఢంగా కట్టుబడి ఉంది. 2023లో ప్రారంభించబడిన బజాజ్ ఇంజినీరింగ్ స్కిల్స్ ట్రైనింగ్ (బెస్ట్) ప్రోగ్రామ్, ఇండస్ట్రీ 4.0కి సంబంధించిన తాజా సాంకేతికతలలో ఇంజనీరింగ్, డిప్లొమా గ్రాడ్యుయేట్ల నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం పూణేలో 120 మంది విద్యార్థులను చేర్చుకున్న దాని ప్రధాన కేంద్రాన్ని విజయవంతంగా ప్రారంభించింది. ఇది ఇప్పుడు భారతదేశం అంతటా 15 కేంద్రాలను స్థాపించే ప్రణాళికతో స్కేల్ చేస్తోంది. 140 పట్టణాలలో ఉనికితో, సిపిబిఎఫ్ ఐ కార్యక్రమం భారతదేశం అంతటా 53,000 మంది తాజా గ్రాడ్యుయేట్‌లకు శిక్షణనిచ్చింది, ప్రయోజనం పొందింది.బజాజ్ వాటర్ కన్జర్వేషన్ ప్రాజెక్ట్, నీటి వనరులను 2015లో ఔరంగాబాద్ జిల్లాలోని 161 గ్రామాల మీదుగా ప్రారంభించబడింది. హమారా సప్నా, 2012లో ప్రారంభించబడిన జమ్నాలాల్ బజాజ్ ట్రస్ట్ చొరవ, విద్య, వ్యవస్థాపకత ద్వారా ముంబైలోని మురికివాడలలో నివసిస్తున్న అట్టడుగు మహిళల జీవితాలను మార్చడానికి ప్రయత్నిస్తుంది. రెగ్యులర్ డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌లో కమ్యూనికేషన్, కంప్యూటర్ స్కిల్స్, చట్టపరమైన, సామాజిక పరిజ్ఞానం, ఫైనాన్స్ మేనేజ్‌మెంట్, వ్యక్తిత్వ మెరుగుదల, ఆరోగ్యం, పరిశుభ్రత, యోగా ఉంటాయి.

# ఆది జాతి పరిరక్షణ సమితి నూతన కమిటీ ప్రకటన




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : విశ్వజన కళామండలి కి అనుబంధంగా ఏర్పాటు చేసిన ఆది జాతి పరిరక్షణ సమితి నూతన సభ్యులను డాక్టర్ మాస్టర్ జి ప్రకటించారు. శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విశ్వజన కళామండలి సభ్యులతో కలిసి వారు మాట్లాడుతూ... మార్చి 15న కాన్సీరామ్ జయంతి నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకు గల 30 రోజులని ప్రతి సంవత్సరం విశ్వజన కళామండలి వారు మూలవాసుల మాతాపిత మాసోత్సవంగా జరుపుతుందని తెలిపారు. ఈ ఉత్సవాలలో కళామండలికి తోడ్పాటు అందించే విధంగా తాము ఆది జాతి పరిరక్షణ సమితిని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళామండలికి అనుబంధంగా పనిచేస్తున్న వివిధ విభాగ సంస్థలను వెల్లడించారు. తాము ఆది జాతి సమాజాన్ని చైతన్య పరిచేందుకు ట్రూ ఇండియన్ టీవీ ఛానల్ ను సైతం నిర్వహిస్తున్నామని చెప్పారు. నూతన కమిటీ సభ్యులుగా సంధ్య పోగు రాజశేఖర్, తాండూరు దేవేందర్, మేడి శ్రీనివాస్, రెడెల్లి సత్యనారాయణ, మస్కా గణేష్, చిటూరి రాజ్ కుమార్, సంగేరి మురలీకృఎష్ణ ,తుంకుంట్ల శ్రీనివాస్, పంబాలపల్లి శాంత ,చిటూరి యాదమ్మ, బాపనపల్లి మహేందర్, మునుగోటి యాదయ్య, ముతావురం నరేష్, దాసరి వినయ్ రాజు ,జీవన్ లను ప్రకటించారు. ఈ సమావేశంలో తలకుక్కుల రాజు ,అమృఎత్ కుమార్, పూల గాజుల జంగయ్య ముదిరాజ్, సంధ్య పోగు రాజశేఖర్, సంగటి ప్రసాద్, నలిగంటి శరత్, జాజుల కుమార్ ,పో నరసింహరాజు ,బాపనపల్లి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి చేతుల మీదుగా..

# కొండేటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం కుమారుడు డాక్టర్ ప్రమోద్ నూతనంగా నిర్మించిన 'కొండేటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్'ను భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ హాస్పిటల్ ఈ చుట్టు ప్రక్కల ప్రాంతాల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ మధుమోహన్, కౌన్సిలర్లు యాదగిరి రెడ్డి, రాజమోని రాజు, బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# సమాజంలో మనుషులు ఉన్నతంగా బతకాలంటే విద్య తప్పనిసరి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ విద్యావంతుల వేదిక, హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఉద్యమ ఆకాంక్షలు.. విద్యా ప్రమాణాలు.. ప్రభుత్వ కర్తవ్యాలు అనే అంశంపై శుక్రవారం సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు తెలంగాణ విద్యావంతుల వేదిక నగర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఉపేందర్ అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా హాజరైన తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ప్రసంగిస్తూ... సమాజంలో మనుషులు ఉన్నతంగా బ్రతకాలంటే విద్య తప్పనిసరి అన్నారు. సమాజాన్ని పూర్తిస్థాయిలో చూడాలంటే రెండు కళ్ళు సరిపోవు. రెండు కళ్ళకు తోడు విద్య అనే మూడవ కన్ను తోడైతే సమాజాన్ని పూర్తిస్థాయిలో చూసి సమగ్రంగా అర్థం చేసుకోవచ్చని అన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య అని ప్రామిస్ చేసిన గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను రేష్నలైజేషన్ పేరుతో మూసివేసింది. ఢిల్లీ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను పటిష్టపరిచి నాణ్యమైన విద్యను అందిస్తున్న ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన బిజెపి వ్యక్తులను, శక్తులను సన్మానిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ రకంగా అత్యంత పాషవికంగా వ్యవహరిస్తుంది ఇది సరికాదు అని అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక, ప్రొఫెసర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు. స్కాలర్షిప్లను పెంచి విద్యకు ఎక్కువ బడ్జెట్ను కేటాయించే వైపుగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో విద్య పూర్తిగా నిర్వీర్యం చేయబడింది. కనీసం గత ప్రభుత్వం మేధావులతో విద్యా నిపుణులతో మాట్లాడే ప్రయత్నం కూడా చేయలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం మేధావులతో చర్చలు చేయటం అభినందనీయం అని అన్నారు. రాష్ట్రంలో విద్యను పటిష్టపరిచి ప్రభుత్వ ఉన్నత విద్యను పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు. సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ జాతీయ కార్యదర్శి ప్రొఫెసర్ హరగోపాల్ ప్రసంగిస్తూ... విద్య ద్వారా సమాజంలో మార్పు వస్తుంది. విద్య ద్వారా మాత్రమే సమాజాన్ని మార్చవచ్చు అని ఆయన తెలిపారు. గతంలో 6000 కోట్లు ఉన్న విద్య బడ్జెట్ ను ప్రస్తుతం 2000 కోట్లకు బిజెపి కుదించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 15 శాతం వరకు బడ్జెట్ను విద్యపై కేటాయిస్తుందని తెలిపారు. విద్యపై సామాజిక న్యాయంపై భావజాలంపై ప్రస్తుతం దాటి జరుగుతుందని తెలిపారు. విద్యను కాషాయకరణ కార్పొరేటీ కర్త చేస్తున్న ఎన్ ఈ పి 2020 మరియు ఎన్ సి ఎఫ్ 2023 పాలసీలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , టీవీ వి రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పర్తి యాదయ్య , డాక్టర్ కొండ నాగేశ్వరరావు, ఎన్నారై తెలంగాణ ఫోరం కన్వీనర్ డాక్టర్ రాయ్ దాస్ రాయ్, చేరన్, ఆర్ వెంకట్ రెడ్డి, రమణ, డాక్టర్ దుబ్బా రంజిత్, ఆజాద్, మాగి వెంకన్న, జిల్లా నగేష్, శ్వేత, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. విద్యా రంగాన్ని మెరుగు పర్చేందుకు సరిపడ నిధులు కేటాయించాలి. విశ్వవిద్యాల యాలపై సమీక్ష జరగాలి. విశ్వవిద్యాలయాల్లో నియామకాలు రాజకీయంగా మారుతున్నాయి. ప్రో. కోదండరాం గారికి విద్యా శాఖ మంత్రి పదవినిచ్చి విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలని తీర్మానం ప్రవేశపెట్టి సభాధ్యక్షులు డాక్టర్ ఉపేందర్ అందరిచే తీర్మానాన్ని ఆమోదింప చేశారు.

# రేణుక ఎల్లమ్మ దేవత సహిత నాగ పునః ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవత సహిత నాగ పున:ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రామస్వామి యాదవ్,లక్ష్మీనా రాయణ గౌడ్, రాజేశ్వరమ్మ,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మిరియాల రాఘవరావు,రమణమూర్తి , కరుణాకర్ గౌడ్,మల్లారెడ్డి,పద్మారావు, లక్ష్మీనారాయణ రెడ్డి, శ్రీనివాసరావు,శ్రీనివాస్ గౌడ్,కాశీనాథ్ యాదవ్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టంపై అవగాహన కార్యక్రమం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జిహెచ్ఎంసి లో శానిటేషన్ వర్కర్ల హాజరుకు సంబంధించి ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టం అమలు చర్యలలో భాగంగా మొబైల్ ద్వారా సంబంధిత యాప్ లో హాజరు నమోదుపై ఏఎంహెచ్ ఓలు,ఎస్ఎఫ్ ఏ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు.శుక్రవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరం లో ఐటి శాఖ ఆధ్వర్యంలో ఏ ఎం హెచ్ వో లు, ఎస్ ఎఫ్ ఏ లకు వీడియో ఆధారితంగా ప్రక్రియను అవగాహన కల్పించారు సంబంధిత అప్లికేషన్ ఏ విధంగా ఉపయోగించాలన్న విషయమై ఆవివరించారు.ఎంప్లాయ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ, యస్ ఎఫ్ ఎ సెల్ఫ్ అటెండెన్స్ ప్రక్రియ, వర్కర్ల హాజరు ప్రక్రియ లపై వివరించారు.జిహెచ్ఎంసి ఎఫ్ఆర్ఎస్ (ఫేస్ రికాంగ్నిస్సిసెడ్ సిస్టమ్) మొబైల్ యాప్ లో హాజరు తీసుకోవాలని, వన్ టైం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఎస్ ఎఫ్ ఏ సెల్ఫ్ హాజరు తీసుకుని, ఆ తర్వాతే తనకు ఉద్యోగుల గ్రూప్ అటెండెన్స్ తీసుకోవాలని, తెలిపారు. ఉద్యోగులందరూ హాజరు క్యాప్చర. యాఫ్ లో నమోదు ప్రక్రియ ముఖ్యమెనదన్నారు. అనంతరం పలువురి సందేహాలను నివృ ఎత్తి చేయడంతో పాటు, ప్రాక్టికల్ గా మొబైల్ లో హాజరు నమోదు ఏవిధంగా చేయాలో ఐటీ అధికారులు నేర్పించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ పద్మజా, ఐటి ప్రతినిధులు, ప్రాజెక్టు లీడ్, ఏ ఎం హెచ్ వో లు, ఎస్ ఎఫ్ ఏ లు, తదితరులు పాల్గొన్నారు.

కాప్రా, మేజర్ న్యూస్. ఏఎస్ రావు నగర్ లోని జామా మస్జిద్ ఏ మహమ్మదీయ లో లయన్ మహమ్మద్ రియాజ్ గారు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, పార్టీ మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు ముప్పై రోజులు కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ ఎంతో నిష్టగా రంజాన్ మాసాన్ని జరూవుపుకుంటారని ముస్లిం సోదర సోదరీ మనులందరికీ రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియచేసారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, సెక్రటరీ కుమారస్వామి, ఎస్ ఏ రహీమ్, రాజీ రెడ్డి, భాషా, కరీం, అబ్దుల్ ఘనీ, బషీర్, హఫీజ్ మహమ్మద్ ఇక్బాల్, నాజుద్దీన్, బి యెన్ ఖాన్, మహమ్మద్ ఘౌసుద్దీన్ కాలనీ ప్రెసిడెంట్ తిలక్, సెక్రటరీ సోమయ్య చారి, రాజమల్లు, లయన్ నాగన్న, లయన్ రాజు, లయన్ నాగేంద్ర ప్రసాద్ , కాలనీ వాసులు మైనారిటీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# భగవద్గీత పఠన ఉచిత శిక్షణా శిబిరం

వనస్థలిపురం,మేజర్న్యూస్ః శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం, వనస్థలిపురం భక్త సమాజం సంయుక్త నిర్వహణలో వేసవి సెలవులను పురస్కరించుకొని 14 సంవత్సరాలు పై బడిన బాల బాలికలు, అభిరుచి ఉన్నవారికి ఏప్రిల్ 23వ తేదీ నుండి మే 9వ తేదీ వరకు భగవద్గీత పఠన ఉచిత శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. సాహిత్య పఠన, ధార్మిక ప్రవచన, రచనవ్యాసంగ ప్రముఖులు అన్నమరాజు ప్రబాకర్‌రావు గురువు చే ప్రతి రోజు సాయంత్రం 4నుండి 5 గంటల వరకు ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని, ఆసక్తి కల్గిన వారు ఏప్రిల్ 20వ తేదీ లోపు తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని ఆయన తెలిపారు. వివరాలకు 7801001166 రవి శర్మ, 9247836302 లక్ష్మినారాయణ, 8919416798 సిహెచ్.వి.ఆర్.కె మూర్తిలను సంప్రదించాలని ఈ సందర్భంగా మూర్తి తెలియజేశారు.

# మార్వాడి సంగం ఆధ్వర్యంలో హెూలీ పండుగ సంబరాలు ప్రారంభం



కాప్రా, మేజర్ న్యూస్. మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ ఆనంద నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్లేగ్రౌండ్ ఆవరణలో శుక్రవారం హెచ్ బి కాలనీ రాజస్థానీ మార్వాడి సంఘం ఆధ్వర్యంలో హోలీ సంబరాలు అత్యంత ఉత్సాహబరతంగా ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా హెచ్ బి కాలనీ మార్వడే సంఘం అధ్యక్షులు కైలాష్ శర్మ పవన్ మాట్లాడుతూ ప్రతి ఏటా హెచ్ బి కాలనీలో నివాసం ఉంటున్న రాజస్థానీ మార్వాడి కుటుంబాలు ఈ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొంటారని అన్నారు బుధవారం ప్రారంభమైన హోలీ సంబరాలు ఆదివారం రోజు రాత్ర కాముని కాల్చిన అనంతరం సోమవారం హోలీ సంబరాలు బ్రహ్మాండంగా జరుపుకుంటామని చెప్పారు .

### ఈ నెల 25న పశువుల కబేళాలు, రిటైల్ బీఫ్ షాపుల మూసివేత జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హోలీ సందర్భంగా ఈ నెల 25న జిహెచ్ఎంసి పరిధిలో గల పశువుల కబేళాలు, రిటైల్ బీఫ్ షాపులను మూసి వేయడం జరుగుతుందని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలి పారు. మార్చి,25న షాపులను మూసివేయుటకు జిహెచ్ఎంసి ఆక్ట్ 1955 సెక్షన్ 533 (బి) కింద సంబంధిత షాపుల యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.పశువుల కబేళాలు, రిటైల్ బీఫ్ షాపుల మూసివేత ఆదేశాలను అమలు చేయడంలో వెటర్నరీ,ఆయా మున్సిపల్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.



కాప్రా, మేజర్ న్యూస్ : చర్లపల్లి కి చెందిన అంజయ్య మృాఎతి చెందడంతో శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూలదండ వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకుడు నాగిళ్ల బాల్ రెడ్డి, భానుచందర్ వెంకట్ రెడ్డి అరుణ తదితరులు ఉన్నారు.

# కేజ్రీవాల్ అరెస్ట్‌పై భగ్గుమన్న ఆప్ నేతలు

▶▶ అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌ను నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించిన ఆప్ శ్రేణులు ▶▶ అడ్డుకున్న పోలీసులు, తోపులాట, పరిస్థితి ఉద్రిక్తత ▶▶ నేతలను బలవంతంగా అరెస్టు చేసిన పోలీసులు ▶▶ అరెస్టులపై మండిపడ్డ తెలంగాణ రాష్ట్ర ఆప్ కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఏ పాత్రలేని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడి అరెస్ట్ చేయడం దుర్మార్గం అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు బిజెపి చేతిలో ప్రతిపక్ష నేతల అణచివేతకు ప్రధాన సాధనాలుగా మారాయని ఆరోపించారు. అరవింద్ కేజ్రీవాల్‌ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని అయన తీవ్రంగా ఖండించారు. బీజేపీ ఆదేశాలతో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడి అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ శ్రేణులు , నాంపల్లి లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని శుక్రవారం ముట్టడించి, మోడీ హటావ్ – దేశ్ బచావ్, బీజేపీ విభజన రాజకీయాలు సిగ్గుచేటు, 'బీజేపీ భారత్ చోడో', 'పీఎం కేర్ ఫండ్స్, రాఫెల్ డీల్ మరియు డీమోనిటైజేషన్', బీజేపీని గద్దె దించాలి అని పెద్దఎత్తున నినాదాలు చేస్తూ బారికేడ్ లను తోసుకుంటూ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలోకి చొచ్చుకువెళ్లేందుకు ప్రయత్నించారు. ఇరువురి మధ్య తోపులాట జరిగి, పరిస్థితి ఉద్రిక్తతకంగా మారడంతో పోలీసులు అడ్డుకొని బలవంతంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ తోపాటు వందలాదిమంది ఆప్ శ్రేణులను అరెస్ట్ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ... ఉత్తర భారత దేశంలో ఆప్ బలాన్ని చూసి ఎక్కడ ఓడిపోతామనే భయంతో ప్రధాని మోడీ లోక్‌సభ ఎన్నికల ప్రకటన తర్వాత ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడి చేత అరెస్ట్ చేయించాడని, దీని వెనుక బీజేపీ హస్తం స్పష్టంగా కనిపిస్తుందని ఆరోపించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను బిజెపి ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను వేటాడేందుకు ఉపయోగించుకుంటోందని అయన ఆగ్రహం వ్యక్తం చేసారు. దేశంలో ప్రతిపక్షం మరియు ప్రజాస్వామ్యం యొక్క గొంతును అణిచివేయడానికి నిరంకుశ మోడీ ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధ ఎమర్జెన్సీ పాలనా కొనసాగిస్తుందని తెలిపారు. తక్షణమే అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌ను ఈడి ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని మోడీ సర్కార్ కు డాక్టర్ దిడ్డి సుధాకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆప్ కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, డా. అన్సారీ, ఎంఏ. మజీద్, యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ మల్లంగి, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, అధికార ప్రతినిధులు జావీద్, అక్షయ్, నేతలు మదన్ లాల్, హైదర్, టి. రాకేష్ సింగ్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్యా ట్రస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్.. ఏ ఎస్ రావు నగర్, డాక్టర్.హోంజీ బాబా , డాక్టర్.విక్రమ్ సారాభాయి సైంటిఫిక్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథి లు గా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , అంబర్పెట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ లు హాజరై ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌లు అనేది విద్యా ప్రయోజనాల కోసం ప్రత్యేకంగా నిధులను నిర్వహించడానికి ఏర్పాటు చేసారని విద్యార్థులు లేదా విద్యాసంస్థలు వంటి లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందించే ఉద్దేశ్యంతో ఈ సంస్థను స్థాపించారని ఎమ్మెల్యే తెలిపారు .ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ,వెంకటేష్ , ట్రస్ట్ ప్రతినిధులు .సిద్దార్ద్,.సోమరాజు, గణేష్ రావు,.నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయములో ఘనంగా 3వ రోజు వార్షిక బ్రహ్మోత్సవాలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలో డిఫెన్స్ కాలనీ నందు శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయం పుష్కర బ్రహ్మోత్సవాలు సందర్భంగా మూడవ రోజు ఉదయం శ్రీ వల్లి దేవసేన సమేత, శ్రీ రమాలక్ష్మి అమ్మవార్లకు మరియు ధ్వజస్థంభ యంత్ర ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి , మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్ఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ఆలయ చైర్మన్ వంగ చంద్రారెడ్డి పాల్గొన్నారు. శ్రీ శ్రీ శ్రీ జగద్గురువులు శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతి మహాసంస్థాన పరిపాలిత వారి అనుగ్రహంతో, బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామశరన్ శర్మ గురుజీ హిందూధర్మం జ్యోతిష్యులు, చాముండేశ్వరి గురుదత్తపీఠం వ్యవస్థాపకులు, మైసూర్ దత్తపీఠం ఆస్థాన విద్వాంసులు గారి ఆచార్యబ్రహ్మత్వంలో, శ్రీ రమణ గురుస్వామి మరియు రాజ్దేశ్ పాండ్ ల పర్యవేక్షణలో పూజాకార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి వారి దేవలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి మరియు దేవాలయ ధర్మకర్తలు భక్తుల సమక్షంలో హింగరంగ వైభవంగా నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి గడ్డం మంగారెడ్డి, ఆలయ డైరెక్టర్లు సద్ది సందీప్ రెడ్డి, లంకల రమేష్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, విజ్జేశ్వర్ రెడ్డి, అంజయ్య గుప్తా, సుంకరి రమేష్ గౌడ్, నిర్మలేష్ గుప్తా, హరి కృష్ణ గుప్తా, మణిపాల్ రెడ్డి, మల్లికార్జున్ గుప్తా, సూర్య ప్రకాష్ గుప్తా, కేశవరెడ్డి, బిక్షపతి గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలు



డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వరరావు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ప్రపంచ నీటి దినోత్సవం వేడుకలు శుక్రవారం గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, హైదరాబాద్ వాటర్ బోర్డు పూర్వ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. జగదీశ్వర్ మాట్లాడుతూ... నీరు లేకుండా విశ్వంలో ఏ జీవి మనజాలదని, కొన్ని వేల ఏళ్ళ కింద మనిషి ఆహారం కోసం కొట్లాడేవాడని, ఇందుకోసం వారంతాఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వలసలు వెళ్లే క్రమంలో జరిగే పోరాటంలో వందలాది మంది చనిపోయేవారని, మనిషి ప్రస్తుతం నీళ్ల కోసం పోరాటం చేయాల్సిన రోజులు వచ్చాయన్నారు. ఈరోజు ప్రపంచ దేశాల మధ్య నీటి కోసం యుద్ధాలు జరుగుతూన్నాయని, నీరు సమృద్ధిగా వున్నవుడు మనిషి ప్రవర్తనలో కూడా మార్పు సహజంగానే ఏర్పడుతుందని, మనిషి మానసికంగా ప్రశాంతంగా వుంటాడన్నారు. ఇందువలన ప్రపంచ శాంతి కూడా నెలకొంటుందన్నారు. మనిషి శరీరంలో 70 శాతం నీరుంటుందని, విశ్వంలో కూడా 70 శాతం నీరు ఉన్నప్పటికీ,అనూహ్యంగా పెరిగిన జనాభా అవసరాలకు తగినంత నీరు లభించనప్పుడు శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. ఒకప్పుడు చెన్నయ్ లో నీటి సమస్య ఉంటే, ప్రస్తుతం బెంగళూరు నగరంలో నీటి సమస్య ఏర్పడిందన్నారు. హైదరాబాద్ నగరానికి నీటి కొరత లేకుండా ఉండటానికి తాను ఎండి గా వున్న సమయంలో అనేక ప్రాంతాలకు తాగునీటి పైప్ లైన్లను వేసిన సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. ఈరోజు నిర్మాణవుతున్న స్కై రైజ్ భవనాలకు తగినంత నీరు లభ్యం కావాలంటే నీటి పొదుపును కూడా అందరూ పాటించడం తప్పనిసరి అని జగదీశ్వర్ అన్నారు. నీరు ప్రకృతి సహజంగా కేవలం వర్షాల వల్ల మాత్రమే లభిస్తుందని, నీటిని సృష్టించడం ఏ ఇంజనీరు వలన లేదా శాస్త్రజ్ఞుల వలన సాధ్యం కాదని జగదీశ్వర్ అన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ జి. రామేశ్వర రావు మాట్లాడుతూ.. ప్రపంచ నీటి దినోత్సవాలు ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నప్పటికీ, ప్రజలు నీటి పొదువు పాటించినవుడు మాత్రమే ఈ ఉత్సవాలకు అర్థం ఉంటుందన్నారు. ప్రజల నిరక్ష్య భావంతో 35 శాతం తాగునీరు వృధాగా పోతున్నదని, ఇది అరికట్టాలన్నారు. తమ కాలేజీ ద్వారా వాటర్ రిసోర్సెస్ డెవలప్ మెంట్ కింద నీటి ప్రాముఖ్యత పై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే వేలాది మంది యువతకు ఈ శాఖ ద్వారా అవహగాహన కల్పించామన్నారు.కార్యక్రమంలో పర్యావరణ విభాగానికి చెందిన అనిత తో పాటుగా పలువురు ఫ్యాకల్టీ సభ్యులు, ఇతరులు పాల్గొన్నారు

# జలశుభ్రంతో ... జన్మ చరితార్థం అవుతుంది

- ఘనంగా ప్రపంచ జల దినోత్సవం - జీవనది ఫౌండేషన్ సభ్యులు లక్ష్మీ దుర్గ, బెల్లం మాధవి వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జీవనది ఫౌండేషన్ మరియు ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ దుర్గ, బెల్లం మాధవిలు మాట్లాడుతూ... మార్చి 22, ప్రపంచ జల దినోత్సవం గా అన్ని దేశాలు జరుపుతున్నట్లు తెలిపారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ అధ్యక్షురాలు కాంతి కృష్ణ సమక్షంలో జరపడం తమకు ఆనందంగా ఉందన్నారు. నదుల సంరక్షణ కోసం దుబాయ్, సింగపూర్, మలేషియాలలో ప్రతి సంవత్సరం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలలో నదీ జలాల శుభ్రతపై చైతన్య పరుస్తున్నామని అన్నారు. వాతావరణ కాలుష్యంతో పాటు నదుల కాలుష్యంపై కూడా ప్రభుత్వాలు బాధ్యత చూపించాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు, ప్రభుత్వాలు కలిసినప్పుడే ప్రకృతిని కాపాడుకోగలమని వివరించారు. ముఖ్యఅతిథి కాంతి కృష్ణ మాట్లాడుతూ... జలశుభ్రం, ఇంటి శుభ్రం ప్రతి జీవికి అవసరమని పేర్కొన్నారు. నీటి కాలుష్యం వల్ల జీవజాతికి సగానికి పైగా వ్యాధులు వస్తున్నట్లు డబ్ల్యూహెచ్‌వో గుర్తించిందని చెప్పారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ... నీటిని పొదుపుగా వాడుకోవాలని లేకుంటే భవిష్యత్ తరాలకు పెనుముప్పు తప్పదని హెచ్చరించారు. దీనికి ప్రభుత్వాల సహకారంతోపాటు ఎన్జీవోస్ కూడా నిత్యం ప్రజలను చైతన్య పరుస్తూ ఉండాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జీవనది ఫౌండేషన్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మధు ఆకునూరి, రాజేందర్, కృష్ణ ,నాగశ్రీ ,మాధవి తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండి అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర బీసీ దళ్ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ రూబిన్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి ప్రాంతానికి చెందిన తెలంగాణ రాష్ట్ర బీసీ దళ్ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ రూబిన్ గౌడ్ తన మిత్రులతో కలిసి శుక్రవారం మైసిగండి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఈ కారణంగా తాను కాంగ్రెస్ పార్టీలో చేరనునట్లు స్పష్టం చేశారు. కూకట్ పల్లి , శేరిలింగంపల్లి చెందిన యువ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్టు తెలియజేశారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి సత్తాచాటాలని నర్సారెడ్డి భూపతిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన మల్కాజిగిరి పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి తుమ్మల నాగేశ్వర రావు, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిని పట్నం సునీతా మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంత్ రావు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, సుధీర్ రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లు, మల్కాజిగిరి పార్లమెంట్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ నుండి రేవంత్ రెడ్డిని గెలిపించి ఇక్కడి ప్రజలు ఒక మహోన్నతమైన కార్యాన్ని మొదలు పెట్టారని, దాని వల్ల నేడు మన రాష్ట్రానికి పట్టిన చీడ, పీడ వదిలిపెట్టడానికి రేవంత్ రెడ్డికి వెయ్యి ఏనుగుల బలం చేకూరిందన్నారు. నేడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడంలో ప్రధాన పాత్ర పోషించారని, అదే విధంగా ఇప్పుడు కూడా ప్రతి కార్యకర్త సునీతా మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలునిచ్చారు.

## ప్రకృతిని కాపాడుకుందాం భూమిని రక్షిద్దాం.. ఎర్త్ అవర్ సందర్భంగా త్రివేణి విద్యార్థుల ప్రతిజ్ఞ

జీడిమెట్ల మేజర్ న్యూస్ : స్థానిక త్రివేణి స్కూల్ లో మార్చి 23 న విశ్వవ్యాప్తంగా జరుపుకునే ఎర్త్ అవర్ సందర్భంగా భూమిని రక్షిస్తాం భూతాపాన్ని తగ్గిస్తాం అంటూ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ప్రతి సంవత్సరం దాదాపు190 దేశాలలో పర్యావరణం పై అవగాహన కల్పించేందుకు ఉద్యమ స్థాయిలో ఆచరిస్తున్న నియమము ఎర్త్ అవర్ అని, ఇది ప్రతి సంవత్సరం మార్చి నెల ఆఖరి శనివారం రాత్రి 8:30 నుండి 9:30 వరకు మన ఉపయోగించే విద్యుత్ పరికరాలు లైట్లు నిలిపి వేయడమే ఎర్త్ అవర్ ముఖ్య ఉద్దేశమని పాఠశాల నిర్వాహకులు సుబ్బారావు, వెంకట్రావు, నళినిలు ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ భూమిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, నీ వంతు నీవుగా కొంత చేసినట్లయితే సమాజమంతా చేసినట్లే అని, ఒకరు ఒకరు కలిపితేనే సమాజం అవుతుంది అని అదే ఎర్త్ అవర్ ముఖ్య లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని మార్చి 23 శనివారం రాత్రి 8:30 నుండి 9:30 వరకు ఉపయోగించని విద్యుత్ ఉపకరణాలను ఆపివేసి భూమిని కాపాడుకునే యజ్ఞంలో అందరం బాధ్యత తీసుకుంటామని సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బి.వి.ఆర్.ఐ.టి హైదరాబాద్‌లో పదవ జాతీయస్థాయి సాంకేతిక ఉత్సవం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బి.వి.ఆర్.ఐ.టి మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల జాతీయస్థాయి సాంకేతిక ఉత్సవం, మేధాన్వేష్ 2కె 24 ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సాంకేతిక ఉత్సవంలో 30 కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు వివిధ సాంకేతిక పోటీలలో పాల్గొన్నారు. ఈ జాతీయ స్థాయి పోటీలకు 500 మంది ప్రస్తుత సాంకేతిక పైన నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎలుకో కంపెనీ వైస్ చైర్ పర్సన్ వనిత ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ దేశానికి ప్రతిభ గల మహిళలు ఎంతో అవసరమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె వి ఎన్ సునీత మాట్లాడుతూ ఈ దశమ సాంకేతిక కార్యక్రమంలో విభిన్నమైన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తదనంతరం మేధాన్వేష్ 2కే24 సమన్వయకర్త డాక్టర్ అమ్రీత మాట్లాడుతూ అన్ని రకాల సాంకేతికతల మీద విద్యార్థులకు అవగాహన కలిగేలా ఈ మేధాన్వేష్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సాంకేతిక ఉత్సవమునకు వివిధ కళాశాలల నుంచి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు.

# నీరు తరిగేది పదిలపర్చుకోవడం మనవిధి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.వెంకటి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తరిగేవిధి అని – నీటిని పదిల పర్చుకోవటం మన విధి అని హైద్రాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డా. వెంకటి అన్నారు. శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా హైదాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డా. వెంకటి మాట్లాడుతూ, నీరు ప్రజలకు నీటి పెద్దలు వలన వచ్చే దుష్పరినామాలను వివరించాలని, వైద్యాధికారులను, సిబ్బందిని కోరారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంటనునిర్మించు కోవటం, ఇంటిలోని నల్లిలను ఆవుచేయటం, పైవులను వెంటనే మరమ్మత్తులను చేయటం ద్వారా నీటి వ్యర్థాన్ని ఆసివేయటం, వంటగది నుండి వచ్చే నీటిని పెరటి మొక్కలను పెంచటం, వర్షపునీటిని నిలువచేసి అవసరాలకు వాడుకోవటం ,మొక్కల ను పెంచటం వంటి చర్యలు చేపట్టడం ద్వారా భావితరాలకు జల వనరుల ను అందించవచ్చని డా. వెంకటి తెలిపారు.




ఈ కార్యక్రమంలో డా పద్మ , డా.రేవతి, అములు (డి ఈఎంఓ) డా. డెమో శ్రీనివాసరావు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వేములయ్యగౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ నాయకులు, అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ల వేములయ్యగౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్బీనగర్ నియోజకవర్గంకు చెందిన మాజీ కౌన్సిలర్, కర్మన్‌ఘాట్ అంజన్న ఆలయ కమిటి మాజీ చైర్మన్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్‌తో పాటు కూరెళ్ల వేములయ్యగౌడ్ గురువారం ఏఐసిసి వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపామున్సి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావుల సమక్షంలో టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలో కూరెళ్ల వేములయ్యగౌడ్, ఈశ్వర మ్మ యాదవ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వేములయ్యగౌడ్ మార్యాద పూర్వకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్.ఎఫ్.ఐ ఎల్బీనగర్ నూతన కమిటి ఎన్నిక

### అధ్యక్ష, కార్యదర్శులుగా అరుణ్, స్టాలిన్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత విద్యార్థి సమాఖ్య (ఎస్.ఎఫ్.ఐ ) ఎల్బీనగర్ సర్కిల్ నూతన కమిటిని ఎన్నుకున్నారు. అద్యక్షులుగా అరుణ్, కార్యదర్శిగా స్టాలిన్, ఉపాధ్యక్షులుగా వేణు, జ్యోతిబాసు, సుమంత్, రమేష్, సహాయ కార్యదర్శిలుగా శివ, నవీన్, శ్రీ కాంత్‌లతో పాటు పలువురు కమిటి సభ్యులుగా నియమితులయ్యారని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి. శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి గుండె శికుమార్‌లు మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలపై, స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల కోసం విద్యార్థి లోకం ఉద్యమ బాట పట్టాలన్నారు. నేడు కార్పోరేట్ కళాశాలలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తు దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ఫీజుల దోపిడితో పాటు పుస్తకాలు, బ్యాగులు అమ్మేతు వ్యాపారం సాగిస్తున్నాయని దీనిని అరికట్టే విధంగా విద్యా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### ఎల్బీనగర్‌లో అత్యధిక ఓట్ల మెజారిటీ అందిస్తాం

### కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇన్‌చార్జ్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నియోజకవర్గం అభ్యర్థి అయిన పట్నం సునీతమ హేందర్‌రెడ్డికి ఎల్బీనగర్ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ అందజేసి గెలిపించు కుంటామని కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇన్‌చార్జ్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలన్న ధృఢ సంకల్పాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. పార్లమెంట ఎన్నికలలో భాగంగా మాల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ తుమ్మల నాగేశ్వర్‌రావు అధ్యక్షతన జయలక్ష్మి గార్డెన్స్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, దానికి తోడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న ప్రత్యేక రాయితీలతో కాంగ్రెస్ అభ్యర్థి సునీతమ్మకు సంపూర్ణ మద్దతు అందుతుందన్నారు. మల్కాజ్‌గిరి నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించుకొని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు సరైన బుద్ధిచెప్పాల్సిన అవసర ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# గీతమ్‌లో ప్రపంచ నీటి దినోత్సవం







హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : గీతం స్కూల్ ఆఫ్ సెన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'ప్రపంచ నీటి దినోత్సవాన్ని' శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 'శ్రేయస్సు, శాంతి కోసం జలం అనే ఇతివృా ఎత్తంతోనిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.ఉమాదేవి మాట్లాడుతూ,జనాభా పెరుగుదల, పారిశ్రామికీకరణ, వాతావరణ మార్పుల వంటి పెరుగుతున్న సవాళ్ల నేపథ్యంలో నీటి సంరక్షణ ప్రాముఖ్యత పెరిగిందన్నారు. నీటి కొరతను పరిష్కరించడానికి అందరికీ స్వచ్ఛమైన నీటిని అందించడానికి సనుష్టి కృాఎషి అవసరమని ఆమె నొక్కి చెప్పారు. సానురస్యాన్ని పెంపొందించడం లో,శ్రేయస్సును సృాఎష్టించడంలో,భాగస్వామ్య సవాళ్లకు స్థితిస్థాపకతను పెంపొందించడంలో నీటి పాత్ర అమూల్యమైనదన్నారు.

రుదర్రం ఉన్నత పాఠశాలలో అవగాహనా కార్యక్రమం,

రసాయన శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టీ.బీ. పాత్రుడు, తోటి ఆధ్యాపకులు, బీఎస్సీ విద్యార్థులతో కలిసి డాక్టర్ ఉమ రుదర్రం ఉన్నత పాఠశాలలో నీటి సంరక్షణ ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.నీటి వనరులను కాపాడుకోవడం లో తను నిబద్ధతను ప్రదర్శించేలా విద్యార్థులు, అధ్యాపకులు నీటి సంరక్షణ ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులలో సృాఎజనాత్మక ఆలోచనలు రేకెత్తించి, నీటి సంరక్షణపై మరింత అవగాహన కల్పించేందుకు గోడ పత్రిక రూపకల్పన పోటీలు, ముఖానికి రంగులు వేసుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. విజేతల ప్రతిభను గుర్తించడంతో పాటు నీటి సంరక్షణ కార్యక్రమాలలో వారంతా చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు గాను బహుమతులు, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. సుస్థిరమైన నీటి నిర్వహణ, అందరికీ స్వచ్ఛమైన నీటిని అందించే దిశగా పనిచేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం ముగిసింది.

# భగత్ సింగ్ వర్ధంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించండి : రాయ బండి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : యుక్త వయసులోనే దేశ స్వాతంత్రం కోసం ఉరి కొయ్యలు ముద్దాడిన విప్లవకా రులు షహీద్ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్,వర్ధంతి వేడుకలను ఈనెల 23న తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య చౌరస్తా కొత్తపేటలో నిర్వహిస్తున్నామని వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగాచారి రాష్ట్ర నాయకులు ఎస్.వి రాములు, కొప్పు యాదయ్య రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పూజారి శ్రీను రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో సంయుక్తంగా ప్రకటించారు. ఈ సందర్భంగా పాండురంగ చారి మాట్లాడుతూ వర్కర్స్ పార్టీ బాధ్యులు మరియు ప్రతి ఒక్కరూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వేడుకలు, సమావేశాలు, సభలు,నిర్వహించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ సిద్ధాంతాల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ప్రతిన పూనాలని పాండురంగ చారి కోరారు.

# తెలంగాణలో కట్టిన నిర్మాణాలు అద్వితీయం



హైదరాబాద్, మేజర్ న్యూస్: శౌర్యం, త్యాగానికి నివాళిగా, ప్రపంచంలోనే అతిపెద్ద అతుకులు లేని ఉక్కు నిర్మాణం అయిన తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపాన్ని హైదరాబాద్ ఆవిష్కరించింది. మట్టి దీపం ఆకారంలో ఉండే ఈ నిర్మాణ అద్భుతం 2,88,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో అమరుల జ్ఞాపకంగా, వారికి నివాళిగా నిలుస్తుంది . వినూత్న డిజైన్, నిర్మాణ సాంకేతికతలకు నిదర్శనం అయిన ఈ మార్గదర్శక నిర్మాణం గురించి సోమవారం, మార్చి 25న రాత్ర 8 గంటలకు కేవలం హిస్టరీ టీవీ 1 8 లో మాత్రమే ప్రసారం కానున్న ఓఎమ్జి! యే మేరా ఇండియా ఏడవ ఎపిసోడ్‌లో తెలుసుకోండి. ఒక కొత్త ఒరవడిని సృా ఎష్టిస్తూ తన పదో సీజన్ కి చేరుకున్న ఈ ఫ్యాక్చువల్ ఎంటర్ టైన్మెంట్ షో ప్రతి సోమవారం రాత్ర 8 గంటలకు ప్రసారమవుతుంది. తమ అసమానమైన ప్రతిభతో, వింత వింత అభిరుచులతో, సమాజాన్ని ప్రభావితం చేస్తూ, సాంకేతిక అద్భుతాలను సృాఎష్టిస్తున్న అబ్బురపరిచే, ఆహా అనిపించే వ్యక్తుల కథలను వీక్షకులకు అందిస్తూ తన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటోంది. తమ రాష్ట్ర హీరోలను స్మరించుకోవడంలో ఆ రాష్ట్రం ప్రదర్శించిన అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం ఈ సోమవారం రాత్ర 8 గంటలకు ఓఎమ్జి యే మేరా ఇండియా!లో.హైదరాబాద్ నగరంలో నిర్మించిన ఈ ఇంజినీరింగ్ అద్భుతాన్ని చూసి గర్వపడండి. ఇదే కాదు, ప్రపంచ రికార్డు బద్దలు కొట్టేందుకు కనీవినీ ఎరగని ఎత్తులను అధిరోహించిన ముంబయికి చెందిన గోవిందా కథతో పాటు, ఇలా దేశవ్యాపితంగా ప్రేరణ పంచే మరెందరో వ్యక్తుల కథలను తెలుసుకోండి!ఓఎమ్జి యే మేరా ఇండియా' ప్రతీ సోమవారం రాత్ర 8 గంటలకు. కేవలం హిస్టరీ టీవీ 18 లో!

# అత్యాధునిక ఓపెన్ ఎంఆర్ఐ యంత్రాన్ని విజయ డయాగ్నస్టిక్స్‌లో ఏర్పాటుచేసిన : ఫ్యూజిఫిల్మ్ ఇండియా



**ఫ్యూజిఫిల్మ్ ఓపెన్ ఎంఆర్ఐ టెక్నాలజీ ఇమేజింగ్ కొత్త శకాన్ని పరిచయం చేస్తుంది**

హైదరాబాద్, మేజర్ న్యూస్: అధునాతన డయాగ్నస్టిక్ ఇమేజింగ్ అందుబాటును విస్తృాఎతం చేస్తూ, ఫ్యూజిఫిల్మ్ ఇండియా భారతదేశవు అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ బి 2 సి డయాగ్నస్టిక్ చైన్ అయిన విజయ డయాగ్నస్టిక్ సెంటర్ లో అద్భుతమైన ఓపెన్ ఎంఆర్ఐ యంత్రం ఎపెర్టో లూసెంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ఫ్యూజిఫిల్మ్ ఇండియా ఎండీ కోజీ వాడా,హెల్త్ కేర్ బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, హెచ్ఓడీ చందర్ శేఖర్ సిబల్, విజయ డయాగ్నస్టిక్ సెంటర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శేషాద్రి వాసన్ పాల్గొన్నారు.ఈ భాగస్వామ్యం రోగి-కేంద్రకృాఎత ఇమేజింగ్ సాంకేతికతను అభివృాఎద్ధి చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది.ఈ సందర్భంగా ఫ్యూజిఫిల్మ్ఇండియా హెల్త్ కేర్ బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎచ్ఓడీ చందర్ శేఖర్ సిబల్ మాట్లాడుతూ ,ఫ్యూజిఫిల్మ్ ఇండియా స్థిరమైన అభివృా ఎద్ధితో ఎంఆర్ఐ టెక్నాలజీలో ముందంజలో ఉంది. ఇక్కడ మేము ఎప్పుడూ అధిక రిజల్యూషన్, క్రిస్టలైన్ ఇమేజింగ్ రూపంలో తదుపరి పురోగతిని కనుక్కోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇది మరింత ఖచ్చితమైన రోగ నిర్ధారణకు సహాయ పడుతుందని అన్నారు.అదే సమయంలో ,సౌకర్య వంతమైన ఎంఆర్ఐ యంత్రాలను నిర్మించడం, స్కాన్ల సమయంలో క్లాస్ట్రోఫోబియా, ఆందోళనను తగ్గించడంతో రోగి-కేంద్రకృాఎత డిజైన్ల పై కూడా దృాఎష్టి పెట్టాము.అందువల్ల, ఎపెర్టో లూసెంట్ రెండు అంశాలను కలపడం ద్వారా పరిశ్రమ బెంచ్ మార్కును మరింతగా పెంచుతుంది,అధునాతన ఎంఆర్ఐ ఫీల్డును పునర్నిర్వచిస్తుంది. దీని ఏర్పాటు దేశంలో మా సాంకేతిక వ్యాప్తిని మరింత గా విస్తృాఎతం చేస్తుంది.విజయ డయాగ్నస్టిక్ సెంటర్ వంటి మా భాగస్వాములకు క్రమబద్ధమైన, రోగి-కేంద్రకృాఎత, చౌకైన పరిష్కారాన్ని అందిస్తుంది అన్నారు. రోగికి అనుకూల విధానాలను ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళడం, ఎపెర్టో లూసెంట్ యొక్క సింగిల్-పిల్లర్ ఎంఆర్ఐ నిర్మాణం ఒక పనోరమిక్ ఓపెన్ వ్యూను అందిస్తుంది. ఇది రోగి ఆందోళనను గణనీయంగా తగ్గిస్తుంది. ఇది సౌకర్యవంతమైన పరీక్ష వాతావరణాన్ని సృా ఎష్టించడానికి మృాఎదువైన సౌండ్ ఆపరేషన్తో విశాలమైన, లేటరల్ టేబుల్ ను కూడా కలిగి ఉంటుంది. అంతేకాక, సిస్టంలో ఉండే ట్రూ ఓపెన్ బోర్ డిజైన్ వివిధ శరీర ఆకృాఎతు లలో ఉండే రోగులకు క్లాస్ట్రోఫోబియా ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ భాగస్వామ్యం గురించి తన ఆనందాన్ని వ్యక్తపరుస్తూ, విజయా డయాగ్నస్టిక్ సెంటర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శేషాద్రి వాసన్ మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన రోగనిర్ధారణ పరిష్కారాల ను అందించాలనే ఉమ్మడి లక్ష్యాన్ని పంచుకుంటు న్నందున ఫ్యూజిఫిల్మ్ ఇండియాతో భాగస్వామ్యం కావడం మాకు గర్వంగా ఉంది. ఈ అధునాతన ఓపెన్ ఎంఆర్ఐ యంత్రాన్ని మా కేంద్రాలలో చేర్చడం ద్వారా అత్యుత్తమ రోగ నిర్ధారణ ఖచ్చిత త్వాన్ని కాపాడుకుంటూ సౌకర్యానికి ప్రాధాన్యం ఇవ్వడంలో మాకు సహాయ పడుతుంది.మా రోగులకు సాధ్యమైనంత ఉత్తమ ఫలితాలను నిర్ధారిస్తుంది.విజయ డయాగ్నస్టిక్ సెంటర్లో , అందుబాటులో ఉన్న వైద్య సేవలన్నింటినీ అందించడమే మా లక్ష్యం. ఈ ఇన్ స్టలేషన్ మేము ఈ ప్రాంతం అంతటా సేవలందించే విధానాన్ని సమూలంగా మారుస్తుందని చెప్పారు. ఫ్యూజిఫిల్మ్ ఇండియా హెల్త్ కేర్ డివిజన్, విజయ డయాగ్నస్టిక్ సెంటర్ మధ్య సహకారం వైద్య సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృాఎద్ధి చేయడానికి,ఈ ప్రాంతంలో రోగుల సంరక్షణను పెంచడానికి భాగస్వామ్య నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఎపెర్టో లూసెంట్ అనేది ఒక కొత్త తరం, ప్రైమ్ ఓపెన్ ఎంఆర్ఐ పరికరం.ఇది ఐపి-రాపిడ్ అనే అత్యాధునిక టెక్నిక్ కలిగి ఉంది. దీనివల్ల స్కానింగ్ సమయం గణనీయంగా తగ్గడం తో పాటు,ఇమేజ్ నాణ్యత అత్యద్భుతంగా ఉంటుంది. ఇందుకు గాను శాంప్లింగ్, ఇమేజ్ రీకన్స్ట్రక్షన్ రెండూ జరుగుతాయి.అదే సమ యం లో ఇటెరేటివ్ ప్రాసెసింగ్ ను ఉపయోగించడం ద్వారా అత్యధిక స్పేషియల్ రిజల్యూషన్తో కూడిన మెరుగైన ఇమేజ్ నాణ్యత అందుతుంది.

# అవినీతిపరులను జైలుకు పంపడం కేవలం నరేంద్ర మోడీకే సాధ్యం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.వై.రాజ్ కుమార్**



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ఢిల్లీ ముఖ్యమంత్రిగా అరవింద్ కేజ్రీవాలే కొనసాగుతారని విద్యాశాఖ మంత్రి, ఆఫ్ సీనియర్ నేత అతిశి వ్యాఖ్యలపై బిజెపి నగర కార్యవర్గ సభ్యులు డా.వై.రాజ్ కుమార్ మండిపడ్డారు. అవినీతిపరులను జైల్లోకి పంపడం కేవలం నరేంద్ర మోడీకే సాధ్యమవుతుందని రాజ్ కుమార్ అన్నారు. లిక్కర్ స్కాం కేసులో ఒక ముఖ్యమంత్రిని ఈడి అరెస్టు చేయడం సిగ్గుచేటని, తక్షణమే అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా డిమాండ్ చేశారు. దేశంలోని ప్రాంతీయ పార్టీలైన ఆప్, బిఆర్ఎస్, వైఎస్ఆర్ సీపీ, జేఎంఎం, ఎస్పీ, టీఎంసీ, డీఎంకే అవినీతికి పాల్పడం తప్ప దేశానికి చేసేది ఏమీ లేదన్నారు. భారతదేశం ప్రపంచ దేశాలలో విశ్వ గురువుగా మార్చే సత్తా కేవలం భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఉందని కొనియాడారు.

# కన్నుల పండుగగా వైభవంగా శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం





హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆమోదగిరి అపోలో ఆసుపత్రి ప్రాంగణంలో కొలువై ఉన్న ఆనందవల్లి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు జరుగుచున్న తృాఎతీయ పుష్కరోత్సవం, 36వ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా ఈ రోజు శ్రీ శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగినది. శ్రీమాన్ సముద్రాల శ్రీనివాసచార్యులు, గోవర్ధన భట్టాచార్యుల పరివారంచే శ్రీనివాసుని కళ్యాణం చేసిన విధానం భక్తులను ఆకట్టుకున్నది. కళ్యాణం యొక్క విశిష్టత, గొప్పదనం, హైందవ మతంలో ఎన్నో విలువలతో కూడుకొని ఉన్న కళ్యాణ విధానం భక్తులకు శ్రీమాన్ సముద్రాల శ్రీనివాసచార్యులు వివరింప చేశారు. కళ్యాణం అనంతరం దంపతుల మధ్య జరిగే పూల మాలల మార్పిడి, బంతులాట భక్తుల కోలాహలం మద్యన జరిగినది.

# నీటి వనరులు ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాలి

## ఎఫ్‌టిఎల్,బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించాలి : జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నగరంలోని నీటి వనరులు ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షించడానికి కట్టు ది ట్టమైన చర్యలు చేపట్టాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.శుక్రవారం బుద్ధాభవన్ లోని ఈ వి డి ఎం కార్యాలయ సమావేశ మందిరం లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జీ హెచ్ ఎం సి పరిధిలో గల అన్ని చెరువుల వద్ద ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ బౌండరీ లకు సంబంధించిన మ్యాప్ లను చెరువుల వద్ద ప్రదర్శించాలని సూచించారు.లేక్ ప్రొటెక్షన్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ కమిటీ సభ్యుల చే వాట్సప్ గ్రూవులను చైతన్య పరచాలని,మొబైల్ యాప్ ఇవ్వాలని,అందులో ఇన్స్పెక్షన్ రిపోర్ట్ పెట్టాలన్నారు.ఎఫ్ టి ఎల్ ,బఫర్ లో అక్రమ నిర్మాణాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని,అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే వెంటనే నోటీసులు జారీ చేసి చర్యలు చేపట్టాలని సూచించారు.అన్ని చెరువుల చుట్టూ ఫెన్సింగ్,వాకింగ్ ట్రాక్,సీవరేజ్ మళ్లింవు, సీసీ కెమెరాలు, వీది దీపాలు,సెక్యూరిటీ గార్డు ల ఏర్పాటుకు అంచనా ప్రతిపాదనలు 15 రోజులలో ఇవ్వాలని లేక్స్ అధికారులను ఆదేశించారు.జోనల్ స్థాయిలో ఒక్కొక్క చెరువును పరిశీలించి రివ్యూ చేయాలని జోనల్ కమిషనర్లు ను ఆదేశించారు .నిర్మాణ వ్యర్థాలను చెరువులలో డంప్ చేస్తున్న వారిని గుర్తించి ఈ వి డి ఎం డైరెక్టర్ కు సమాచారం ఇవ్వాలని,ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని లేక్స్ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా చెరువు బఫర్ జోన్ లో నిర్మించే భవనాలు ఉన్న పక్షంలో నోటీస్ లు జారీ చేయాలన్నారు.ఈ సమావేశంలో ఈ వి డి ఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు,సునంద, జోనల్ కమిషనర్లు హేమంత్ బోర్కడే,స్నేహ షబరీష్, అభిలాష అభినవ్,రవి కిరణ్ ,వెంకన్న, ముకుందా రెడ్డి, ప్రాజెక్టు ,లేక్స్ సీ ఈ దేవానంద్, ఎస్ ఈ ఆనంద్, ఈ ఈ లు,చీఫ్ ఎంటామాలోజి డా.రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డికి మద్దతు తెలిపిన దొడ్ల రామకృష్ణ గౌడ్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా శుక్రవారం ఆల్విన్ కాలనీ డివిజన్ యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో శేరి లింగంపల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్మగళ్ళ మోజెస్ రంజిత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# దానం గెలుపు ఖాయం : రవి శేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ అధిష్టానం సికింద్రాబాద్ పార్లమెంటరీ అభ్యర్థి గా దానం నాగేందర్ ను ఎంపిక చేయడం పట్ల కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డీ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భముగా శుక్రవారం బంజారాహిల్స్ లోని దానం నాగేందర్ కు బంజారాహిల్స్ లోని నివాసం లో వెంకటేశ్వరస్వామి కళ్యాణ శాలువ కప్పి అభినందనలు తెలియజేశారు.దానం నాగేందర్ ఎంపికతో సికింద్రాబాద్ పార్లమెంట్ అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని నాగేందేర్ విజయం ఖాయమన్నారు. కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధాత్రిక సింహం, అడ్వొకేట్ పద్మారావు,వినోద్ కుమార్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేస్తే గెలుపు మనదే : హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అంకితభావంతో పనిచేస్తే గెలువు మనదేనని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా కష్టపడాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పార్లమెంటు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని గన్ రాక్ ఏరియా లోని జయలక్ష్మి గార్డెన్స్ నందు నిర్వహించడం జరిగిది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంత మెజారిటీనైతే ఓడిపోయామే అంతకంటే ఎక్కువ మెజారిటీతో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని గెలిపించి రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తామని అన్నారు. అదే విధంగా రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకునే దిశలో కుత్బుల్లాపూర్ నియోజవర్గంలో ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేసేలా ముందుండి నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, రంగారెడ్డి, మాజీ జడ్పీ ఛైర్పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, వున్నారెడ్డి, జ్యోత్స్నా శివారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, కాంగ్రెస్ నాయుకులు, ఏ బ్లాక్ నాయకులు, బి బ్లాక్ నాయకులు మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ 60వ వార్షికోత్సవం

**ముషీరాబాద్ మేజర్ న్యూస్ :** అశోక్ నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ 60వ వార్షికోత్సవం సంస్థ కార్యాలయం లో ఘనంగా ప్రారంభమయ్యాయి.రాజ్యసభ సభ్యుడు డాక్టర్.కే. లక్ష్మణ్ 2రోజుల సంబరాలను లాంఛనంగా ప్రారంభించారు.సంస్థ అధ్యక్షులు బీ.రామమూర్తి సెక్రెటరీ సూర్య ప్రకాష్ జాయింట్ సెక్రెటరీ జీ.పద్మావతి తో పాటు డాక్టర్ ఏ వీ మనోహర్ రావు డాక్టర్ రత్న శ్రీ అతిథులుగా పాల్గొన్నారు.గేమ్స్ స్కిట్ నిర్వహించారు.బహుమతులు ప్రదానం చేశారునేడు 23న సాయత్రం ఎమ్మెల్యే ముఠా గోపాల్ కార్పొరేటర్ పావని ఆధ్యాత్మికవేత్త అనంతలక్ష్మి ఎ స్ కే జయచంద్ర డాక్టర్ పరంజ్యోతి హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు సవనీర్ విడుదల చేస్తారు.

# తెలంగాణ రాష్ట్ర నూతన అడ్వకేట్స్ జేఏసీ కమిటీ ఎన్నిక



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జేఏసీ నూతన కమిటీని శుక్రవారం బషీర్బాగ్ ,ప్రెస్ క్లబ్లో ప్రకటించారు. అధ్యక్షులు ఎన్ శ్రీనివాస్ యాదవ్, కన్వీనర్ భత్తుల కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలసాని సురేష్ గౌడ్, కార్యదర్శి బి ఓం ప్రకాష్ యాదవ్ ,జాయింట్ సెక్రెటరీ జి రామారావు, కోకన్వీనర్లుగా ఎస్కే జాకీర్ హుస్సేన్ ,మంజుల మాదారం, జి విజయ కుమారి, పి సామ్యూల్ రోలింన్, ఉపాధ్యక్షులు వై రవికుమార్ ,బి సంపత్ కుమార్, ఏ రామారావు, బి హరినాథ్, ఆర్ నాగేశ్వరరావు, ఏ సిద్ధిరాములు, బి రమేష్, ఎస్ కే జావిద్ అలీ, వి మురళీధర్ యాదవ్ ,డి జగన్, కోఆర్డినేటర్ మరియు మీడియా ఇంచార్జ్ వెంకటేష్ ఇందిరాపల్లిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎన్ శ్రీనివాస్ యాదవ్, కన్వీనర్ భత్తుల కృష్ణ మాట్లాడుతూ... అడ్వకేట్ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 200 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం 100 కోట్లు కేటాయిస్తానని, పదేళ్లు అడ్వకేట్లను మోసం చేసిందని చెప్పారు. అడ్వకేట్ లకు ప్రస్తుతం రాష్ట్రంలో రక్షణ కరువైందని మర్డర్స్, కేసులు ,అవమానాలకు గురవుతున్నారని అన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా జేఏసీ ని సంప్రదించాలని, జేఏసీలో సభ్యులుగా చేరడం ద్వారా తమ ఐక్యత సమాజానికి వెల్లడవుతుందని అన్నారు. హైకోర్టులో ఏజీపీ, జిపి, స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్స్ వంటి పదవుల ను గత ప్రభుత్వంలో అనుభవించిన వారే ప్రస్తుతము అనుభవించేందుకు ప్రయత్నం చేస్తున్నారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం వారిని పక్కకు పెట్టి, నూతన సభ్యులను నియమించాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఏర్పడిన ఈ జేఏసీలోని సభ్యులు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అన్ని పార్లమెంటు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అనుకూలంగా ప్రచారం నిర్వహించాలని పిలువునిచ్చారు. దీని ద్వారా భవిష్యత్తులో అడ్వకేట్ల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# నరేంద్ర మోడీతోనే దేశాభివృద్ధి.. దేశం కోసం ధర్మం కోసం బీజేపీకి ఓటేయండి..

## పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం.. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి





హైదరాబాద్, మేజర్ న్యూస్ : దేశం కోసం ఆహర్నిషలు శ్రమిస్తున్న ప్రధాని మోదీకి మద్దతుగా మనందరం కలిసికట్టుగా పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరులోని వివిధ మార్వాడి సంఘాల సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశం కోసం, ధర్మం కోసం బీజేపీకి ఓటేయాలని ఆయన పిలుపునిచ్చారు. భారత ప్రధాని నరేంద్ర మోదీతోనే దేశాభివృఎద్ధి సాధ్యపడుతుందని తెలిపారు.మోదీ ఎనిమిది సంవత్సరాల పాలనలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నదని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నట్టు వివరించారు. చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో అత్యధిక మెజార్టీతో బీజేపీ విజయ ఢంకా మోగించడం ఖాయమన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలు ముందుకు వచ్చే కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసగించిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం సహకారం లేనిది తెలంగాణలో అభివృఎద్ధి జరిగే అవకాశం లేదన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే కేంద్రం నుంచి ఎక్కువ నిధులు తీసుకు వచ్చి చేవెళ్లను అభివృఎద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కులమతాలకు అతీతంగా యావత్ భారతదేశాన్ని అభివృఎద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం అనేకనిధులు మంజూరు చేసిందని అన్నారు. 2014 ముందు దేశంలో అవినీతి మాత్రమే ఉండేదన్నారు. 9 ఏళ్ళ మోదీ పాలనలో ఒక్కరు కూడా అవినీతి గురించి మాట్లాడే దైర్యం లేదన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృఎద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు.నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యాక దేశం రూపురేఖలు మారిపోయాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంకును చీల్చడం ఎవరి తరం కాదని, పార్లమెంట్ ఎన్నికల్లో పక్కాగా బీజేపీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బాలేశ్వర్ గుప్తా, భద్రేశ్వర్, శ్రీలత, ఉప్పరి రమేష్, మార్వాడి సంఘాల నాయకులు, బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఇన్విటేషనల్ ఇంటర్నేషనల్ కరాటే టోర్నమెంట్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : జపాన్ కరాట అసోసియేషన్ ఆఫ్ ఇండియా జెకాయ్ తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకమైన ఇన్విటేషనల్ ఇంటర్నేషనల్ కరాట టోర్నమెంట్ 2025 కి భారత్ ఆతిథ్యం ఇవ్వనుందని ప్రకటించింది. 2025 జనవరి 18 నుంచి 22 వరకు హైదరాబాద్లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ టోర్నీ జరగనుంది. ప్రపంచవ్యాప్తంగా 3000 మంది పార్టిసిసెంట్లు ఇందులో పాల్గొననున్నారు. ఈ ఈవెంట్కు ఇండియా, షిహాన్ ఆనంద్ రత్న మద్దతు ఇస్తున్నారు మరియు జెకాయ్ తెలంగాణ రాష్ట్రం ద్వారా సెన్సై రాపోలు సుదర్శన్, చీఫ్ ఇన్స్ట్రక్టర్ జెకాయ్ తెలంగాణ మరియు సెన్సై దయానంద్ కుమార్, చీఫ్ ఇన్స్ట్రక్టర్ సెన్సై దయానంద్ కుమార్ పర్యవేక్షణలో జెకాయ్ తెలంగాణ రాష్ట్రం ద్వారా నిర్వహించబడనుంది జెకాయ్ మూడు టోర్నమెంట్లను కూడా ప్రకటించింది 42వ ఇండియా నేషనల్ కరాట టోర్నమెంట్ 2025, 17వ ఆల్ ఇండియా జెకాయ్ క్యూ లెవల్ కరాటే టోర్నమెంట్ 2025, 12వ ససాకి, షోయిచి, మెమోరియల్ సీనియర్స్ నేషనల్ కరాటే టోర్నమెంట్ 2025.తెలంగాణ హోంబు డేజెలో పోటీ వివరాలను తెలియజేయడానికి ప్రెస్ మీట్ నిర్వహించారు. సెన్సాయి రాపోలు సుదర్శన్ మరియు సెన్సాయి దయానంద్ కుమార్, చీఫ్ ఇన్స్ట్రక్టర్లు, , తెలంగాణ రాష్ట్రం. ఏడవ డాన్ 'సెన్సే' మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఈ పోటీ భారతదేశంలో మొదటిసారిగా నిర్వహించబడుతోంది. ఈ పోటీ దాని అభ్యాసకులకు స్వీయ క్రమశిక్షణ ద్వారా శ్రేష్టతను తెచ్చే కరాటకు మరింత బహిర్గతం చేస్తుందని నేను ఆశిస్తున్నాను. కటా (ఫారం) మరియు కుమిట (స్పారింగ్) భాగస్వామ్యానికి ఎంపికలు త్వరలో ప్రారంభమవుతాయి మరియు గచ్చిబౌలి గండిపేటలో ఉన్న తెలంగాణ హోంబు డేజో (అంటే కేంద్ర శిక్షణా సౌకర్యం మరియు పరిపాలనా ప్రధాన కార్యాలయం) లో ప్రత్యేక శిక్షణా పద్ధతులకు ఎంపిక చేయబడతాయి. కాటా మరియు కుమిటలో జరిగే అంతర్జాతీయ టోర్నమెంట్లో ఈ ఈవెంట్లో పాల్గొనేందుకు ఐదుగురు అర్హులైన వారికి అక్టోబరు 2024 లో జపాన్ హోంబు డేజేకు ప్రత్యేక శిక్షణా శిబిరం కోసం ఇద్దరు చీఫ్ ఇన్స్ట్రక్టర్ల సందర్శనను రవీందర్ స్పాన్సర్ చేస్తున్నారు. ముఖ్యంగా స్వీయ రక్షణ కోసం కరాట భారతదేశంలో ప్రాముఖ్యతను సంతరించుకుంది. జపాన్ కరాట అసోసియేషన్ భారతదేశంలో కరాటను వృాఎత్తిపరంగా ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించింది.రాబోయే ఈవెంట్ గురించి మరింత సమాచారం కోసం షిహాన్ ఆనంద్ రత్న మరియు జపాన్ మాస్టర్స్ ఆగస్టు 2024లో ప్రకటిస్తారు.

# మురికి వాడల్లోని డ్రాపౌట్స్ కోసం ఉచిత బ్రిడ్జి స్కూల్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మురికివాడల్లో చదువును మధ్యలో ఆపేసిన విద్యార్థుల కోసం హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ (హెచ్ హెచ్ ఎఫ్) ఆధ్వర్యంలో జల్‌పల్లిలో స్థానిక మసీదు సహకారంతో పహాడీ షరీఫ్ రోడ్, జల్‌పల్లి గేట్, అల్–అష్రఫ్ యునానీ హాస్పిటల్ ఎదురుగా ఉన్న మస్జిద్ ఈ–రెహ్మత్–ఈ–ఆలమ్‌లో మొదటి బ్రిడ్జ్ స్కూల్ ఏర్పాటైంది. ప్రైమరీ, మిడ్ స్కూల్ డ్రాపౌట్స్ కోసం ఉచిత బ్రిడ్జ్ స్కూల్‌ను ఏర్పాటు చేశారు. మొదటి బ్యాచ్‌లో ప్రాథమిక స్థాయి నుంచి మాధ్యమిక స్థాయి వరకు 110 మంది విద్యార్థులు ఉన్నారు. వీరంతా సమీపంలోని మురికివాడల నుంచి బ్రిడ్జ్ స్కూల్ కోసం నమోదయ్యారు.హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ నిర్వహించిన సర్వేలో హైదరాబాదులోని కొన్ని అర్బన్ మురికివాడలలో 27 శాతం మంది ముస్లిం పిల్లలు బడి మానేసినట్లు తేలింది. ఇదికాక ఐదు శాతం మంది ఎప్పుడూ హాజరు కాలేదని వెల్లడైంది. ఈ డ్రాపౌట్‌ల వెనుక ప్రధాన కారణాలు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు చెల్లించడంలో ఆర్థిక అవరోధాలు, రెండోది ఉపాధ్యాయుల కొరత అని తెలిసింది. ప్రభుత్వ పాఠశాలల లభ్యత, మౌలిక సదుపాయాలు తక్కువగా ఉండటంతో తల్లిదండ్రులకు అటువైపు చూసేందుకు ఇష్టపడటం లేదు.

ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ప్రతినిధి ముజ్తబా హసన్ అస్కారీ మాట్లాడుతూ ఈ స్కూల్ కు అర్హులైన ఉపాధ్యాయులు, కౌన్సెలర్లు కలరన్నారు. ఉచిత రవాణా సదుపాయం కలదన్నారు. విద్యార్థులకు ప్రతిరోజూ ఉడికించిన గుడ్లు, అరటిపండ్లతో కూడిన మధ్యాహ్నం అల్పాహారం ఇవ్వనున్నామన్నారు. పట్టణ మురికివాడల్లో మరిన్ని బ్రిడ్జ్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మూడు నుంచి ఆరు నెలల వ్యవధిలో వెనకబడిన పిల్లలను ప్రధాన విద్యలోకి తీసుకురాగలమన్న నమ్మకం ఉందన్నారు. ఈ కోర్సులు మూడు ఫార్మాట్‌లలో కలవన్నారు. మొదటిది.. ఫౌండేషన్ స్థాయి కోర్సు (ఎఫ్ ఎల్ సీ) ఇది నర్సరీ నుంచి ఎల్కేజీ వరకు ఇంగ్లీష్, గణితం, ఈవీఎస్ అధ్యయనాల ప్రాథమిక అంశాలను చెప్పే 60 రోజుల ప్రోగ్రామ్ అన్నారు. రెండోది ప్రారంభ స్థాయి కోర్సు (బీఎల్సీ) ఇది యూకేజీ నుంచి ఒకటో తరగతి వరకు అధునాతన అంశాలలో ఒక అడుగు ముందుకు వేస్తూ మరో 60 రోజుల ప్రోగ్రామ్ అన్నారు. మూడోది.. సీనియర్ లెవెల్ కోర్స్ (ఎస్ఎల్సీ) ఇది రెండో తరగతి నుంచి ఐదో తరగతి వరకు నేర్చుకునే అధునాతన స్థాయిలను పరిశోధించే చివరి 90 రోజుల ప్రోగ్రామ్ అన్నారు. ప్రతి ఒక్కరి పురోగతిని అంచనా వేయడానికి ప్రతి మూడు నెలలకు అసెస్‌మెంట్‌లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఫలితాల ఆధారంగా పిల్లవాడు ప్రధాన విద్యలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారో లేదో నిర్ణయిస్తామని



## ఐకా/కలినరీ ఒలింపిక్స్‌లో భారతీయ చెఫ్స్‌కు బంగారు పతకాలు

- 124 ఏళ్ల చరిత్రలో ఇదే మొదటిసారి - 64 దేశాల నుంచి 2000 మంది పోటీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : సౌత్ ఇండియా చెఫ్ అసోసియేషన్ (ఎస్ఐసీఏ)కు ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యార్థులు ఇటీవల జర్మనీలో జరిగిన ఐకా/కలినరీ ఒలింపిక్స్ 2024లో బంగారు, రజత పతకాలు సాధించారు. ఇది దక్షిణాదిలో పాకశాస్త్ర నిపుణుల కోసం ఏర్పాటైన ప్రధాన సంస్థ. చెన్నైస్ అమృాఎత ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్‌కు హైదరాబాద్‌తో సహా పలు నగరాల్లో క్యాంపస్‌లను కలిగి ఉంది. వివిధ విభాగాల్లో జరిగిన పోటీల్లో వీరు మూడు బంగారు, ఆరు రజతాలతో సహా పది పతకాలు కైవసం చేసు కున్నారు. వీరు 67 దేశాల నుంచి రెండు వేల మంది చెఫ్‌లు/పాల్గొనేవారి మధ్య పోటీ పడ్డారు. వీరు ఎస్ఐసఏ శిక్షకులు, చెఫ్ కార్తీక్, చెఫ్ సెంథిల్ కుమార్‌లతో కూడిన చెన్నైస్ అమృాఎత ఫ్యాకల్టీ బృాఎందం మార్గదర్శకత్వం పొం దారు. ఐకా/కలినరీ ఒలింపిక్స్ ప్రతి నాలుగేళ్లకు ఒకసారి నిర్వహిస్తారు. ఇది 1900 నాటిది. ప్రపంచంలో అతిపెద్ద, అత్యంత వైవిధ్యమైన, అంతర్జాతీయ పాక కళల పోటీ ఇది. అయితే, ఈ 124 ఏళ్లలో భారతీయులు ఎవరూ బంగారు పతకం సాధించలేదు. ఈసారి చెఫ్ శ్రేయ అనీష్ ఒక బంగారు, రెండు రజత పతకాలు గెలుచుకున్నారు. చెఫ్ జగన్ ఎస్, చెఫ్ వునీత్ జే ఒక్కొక్కరు ఒక బం గారు, ఒక రజత పతకం గెలుచుకున్నారు. రెండు రజత పతకాలు సాధించిన చెఫ్ అంకిత్ కే శెట్టి, ఒక కాంస్య పతకాన్ని గెలుచుకున్న చెఫ్ ఎంఏ ఆకాష్ జార్జ్ ఉన్నారు. పండ్లు, కూరగాయలను ప్రదర్శించడం, ప్రత్యక్షంగా చెక్కడంలో చెఫ్ శ్రేయ అనీష్ గెలుపొందారు. ఇతరులు లైవ్ కార్వింగ్ విభాగంలో పతకాలు సాధించారు.

# శ్రీగణేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు వేడుకలు

సికింద్రాబాద్ మేజర్ న్యూస్; కంటోన్మెంట్ నియోజకవర్గం లోని ఖర్ణక హాజ్రత్ లాల షా మేహెబూబ్ క్వాద్రి దర్గాలోఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీగణేష్ అధ్వర్యంలో ఇఫ్తార్ విందూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి సునీత మహేందర్ , మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఎమ్మెల్యే పోటీచేసిన వెన్నెల, ఆనంద్ బాబు, అన్వర్ భాయ్, జమీల్ భాయ్, రీయాజ్ భాయ్, ఖాజా భాయ్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.





# షిప్పింగ్ లాజిస్టిక్స్‌పై ఇంటెల్ కాన్ఫరెన్స్ 2వ ఎడిషన్

- భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు లాజిస్టిక్స్‌పై తీవ్ర ప్రభావితం చూపిస్తున్నాయి : లాజిస్టిక్స్ ఇండస్ట్రీ నిపుణులు
- నేడు ప్రపంచం 68 సంఘర్షణ ప్రాంతాలను కలిగి ఉంది, ఇది ఆందోళన కలిగించే కారణం: ఒక నిపుణుడు
- తెలంగాణలో డ్రై పోర్ట్ పనులు జరుగుతున్నాయని, భూసేకరణ జరిగింది , త్వరలో సిద్ధమవుతాయన్నారు. రాష్ట్రం మరో 2 లేదా 3 డ్రై పోర్ట్లను కూడా తేవాలని ఆలోచిస్తుంది : డాక్టర్ విష్ణు వర్ధన్
- భారతదేశంలో లాజిస్టిక్స్ పరిశ్రమ పరిమాణం 380 బిలియన్ : సంజయ్ స్వరూప్, కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: శాఖ , భారత ప్రభుత్వం మద్దతుతో తెలంగాణా ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మాదాపూర్‌లో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ రెండవ ఎడిషన్ను శుక్రవారం నిర్వహించింది. డాక్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి తన ముఖ్య ఉపన్యాసం ఇస్తూ ప్రపంచ వాణిజ్యాన్ని ఎవరు నియంత్రిస్తారనే కారణంగా నగరాలు, నాగరికతలు పెరుగుతున్నాయి , పతనం చెందుతున్నాయి. లాజిస్టిక్స్ అనేది ప్రపంచ వాణిజ్యానికి జీవనాధారం. కొత్త అధికార కేంద్రాలు పుట్టుకొస్తున్నాయి. సరఫరా గొలుసు నిర్వహణ యొక్క సంక్లిష్ట ప్రపంచంలో, భౌగోళిక-రాజకీయ పరిస్థితులు అంతరాయం సృష్టిస్తున్నాయి, పరిశ్రమల అంతటా అలజడిని సృష్టిస్తున్నాయి. ఈ మార్పులు అవసరమైన వస్తువులు, సేవల లభ్యత, ధర, విశ్వసనీయతను ప్రభావితం చేస్తున్నాయని ఆయన అన్నారు. ఇది కాకుండా సాంకేతికత మరియు వాతావరణ మార్పుల వల్ల కలిగే మరో రెండు అంతరాయాల ప్రభావం గురించి ఆయన మాట్లాడారు. డాక్టర్ విష్ణువర్ధన్ ఇంకా మాట్లాడుతూ ప్రపంచ పోటీతత్వం కోసం లాజిస్టిక్స్ ధరను రెండంకెల నుండి 8 నుండి 9% వరకు తగ్గించడంపై భారత ప్రభుత్వం దృష్టి సారిస్తోందని అన్నారు. తదనుగుణంగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన ప్రధాన ప్రాజెక్టులైన భరత్‌మాల, ఇది దేశవ్యాప్తంగా రహదారి కనెక్టివిటీని లక్ష్యంగా చేసుకుంటుంది, మరోవైపు సాగరమాల ప్రాజెక్ట్ తీర రేఖ వెంబడి ఆధునికీకరించిన ఓడరేవుల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది. ఇంకా చేయాల్సింది చాలా ఉంది. పరిశ్రమ సాంకేతికతకు అనుగుణంగా మద్దతు ఇవ్వాలి, లాజిస్టిక్స్‌లో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. లాజిస్టిక్స్‌లో స్టార్టప్‌లు కీలక పాత్ర పోషిస్తాయి. తెలంగాణ గురించి మాట్లాడుతూ పైన పేర్కొన్న మూడు సవాళ్లను ఎదుర్కోవడమే కాకుండా, తెలంగాణ రాష్ట్రం లాక్డ్ స్టేట్ అనే సవాలును కూడా ఎదుర్కొంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సన్నిహితంగా పనిచేస్తూనే మౌలిక సదుపాయాలపై దృష్టి సారిస్తున్నాం. ల్యాండ్ లాక్డ్ స్టేట్ అయినందున, తెలంగాణ రాష్ట్రం ఉత్తర కారిడార్లో డ్రై పోర్ట్‌లో రాబోతోంది. అందుకు అవసరమైన భూమిని సేకరించారు. మేము భవిష్యత్తులో రాబోయే రెండు నుండి మూడు అదనపు డ్రై పోర్ట్‌ల కోసం కూడా పని చేస్తున్నాము అని డా విష్ణువర్ధన్ తేలిపారు. మేము ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ టౌన్షిప్తో కూడా వస్తున్నాము. హైదరాబాద్కు ఔటర్ రింగ్ రోడ్డు ఉండటం వల్ల భారీ ప్రయోజనం ఉంది మరియు అదే విధంగా రాష్ట్రానికి ప్రాంతీయ రింగ్ రోడ్ ఉంటుంది, ఇది నాలుగు లేన్ల మరియు యాక్సెస్-నియంత్రిత డిజైన్ను కలిగి ఉన్న 340-కిమీ లు భారీ పాత్ర పోషిస్తాయి. సదస్సు థీమ్‌ను సముచితంగా ఎంచుకున్నట్లు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. సంజయ్ స్వరూప్, కంటెయినర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ లాజిస్టిక్స్ మన నాగరికత అంత పాతదని అన్నారు. లాజిస్టిక్స్ వేగాన్ని పెంచిన చక్రం యొక్క ఆవిష్కరణ మొదటి పెద్ద అడుగు. లాజిస్టిక్స్ అనేది సూర్యోదయ పరిశ్రమ. భారత ప్రభుత్వం దాని బలాన్ని గుర్తించింది. ప్రపంచ బ్యాంకు భారతీయ లాజిస్టిక్స్ పరిశ్రమ పరిమాణం 380 బిలియన్లుగా అంచనా వేసింది. లాజిస్టిక్స్ సామర్థ్యం, ఖర్చు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. సామర్థ్యాన్ని పెంచడానికి, ఖర్చును తగ్గించడానికి కృషి చేస్తోంది. ఇప్పుడు మేము 65 స్థానాల్లో ఉనికిని కలిగి ఉన్నాము. లాజిస్టిక్స్ తక్కువ టెక్నాలజీ ఫీల్డ్ అని సంజయ్ స్వరూప్ అన్నారు. టెక్నాలజీ ఇన్ఫ్యూషన్ సామర్థ్యాన్ని పెంచుతుంది. మేము ఆధారిత మొదటి మరియు చివరి మైలు సేవను కలిగి అందిస్తున్నాం . మేము ఆధారిత కంటైనర్ మేనేజ్మెంట్‌ను కూడా పరిచయం చేస్తున్నాము, ఇది మేము నిర్వహించే అన్ని స్థానాల్లో విస్తరించబడుతుంది మేము స్థిరమైన లాజిస్టిక్స్‌పై కూడా దృష్టి పెడతాము. సూత్రాలకు ఖచ్చితంగా కట్టుబడి ఉంటాము. మేము కంటైనర్ల మొదటి మరియు చివరి మైలు కదలిక కోసం ట్రక్కులను మరియు టెర్మినల్స్‌లో అంతర్గత కదలిక కోసం (ఎలక్ట్రిక్ వాహనాలు)ను ప్రవేశపెట్టాము. తెలంగాణలో ఎల్ఎన్జి పంపు లేదు. ఎల్ఎన్జి పంపులు వచ్చిన తర్వాత తెలంగాణలో ఎల్ఎన్జి వాహనాలను మోహరిస్తాం. తెలంగాణ వృద్ధి కథనంలో భాగం కావడానికి మేము ఆసక్తిగా ఉన్నాము. మేము మా ఉనికిని పెంచుతాము అన్నారు. ప్రదీప్ పనికర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రపంచ కార్గోలో కేవలం 2% మాత్రమే ఎయిర్ కార్గో హ్యాండిల్ చేస్తుందని తెలిపారు. అయితే విలువ పరంగా ఇది 40% కార్గోను నిర్వహిస్తుంది., అది ఎయిర్ కార్గో యొక్క అందం. ఏరోట్రోపోలిస్ అనేది ఒక కొత్త దృగ్విషయం. ఇది భారతదేశంతో సహా అనేక దేశాలలో ఏర్పడే కొత్త రకమైన సెటిల్‌మెంట్. ఈ రకమైన సెటిల్‌మెంట్లు ప్రధానంగా పెద్ద విమానాశ్రయాలు మరియు చుట్టుపక్కల కేంద్రీకృతమై ఉన్నాయి. విమానాశ్రయం ఆ భావనను అభివృద్ధి చేస్తోంది, ఆయన చెప్పారు . వద్ద ఈ ఏడాది కార్గో టెర్మినల్ సామర్థ్యం 150 టన్నులు. కానీ అది ఎగుమతి మాత్రమే. ఇది ఒక మార్గం. ఏదైనా విమానాశ్రయంలోని కార్గో ప్లేయర్లు టూ వే లోడ్‌నుఉండాలని కోరుకుంటారు. షిప్పింగ్, లాజిస్టిక్స్ పరిశ్రమ ఇదే విషయాన్ని అన్వేషించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్గో టెర్మినల్ సామర్థ్యాన్ని వచ్చే రెండు, మూడేళ్లలో 3 లక్షల టన్నులు హ్యాండిల్ చేసేలా విస్తరిస్తున్నారు. జీఎంఆర్లో రెండో కార్గో టెర్మినల్ రాబోతోందని, దాని సామర్థ్యం 50,000 నుంచి లక్ష టన్నులు ఉంటుందని ఆయన చెప్పారు. ప్రెసిడెంట్ మీలా జయదేవ్ ఈ సమావేశానికి స్వాగతం పలికారు, లాజిస్టిక్స్ ఏదైనా ఉత్పత్తి విజయానికి వెన్నెముక అని అన్నారు. ఎఫ్టిసిసిఐ షిప్పింగ్ లాజిస్టిక్స్ కమిటీ చైర్మన్ కమల్ జైన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రానికి అవకాశాలు మరియు సవాళ్లు అనేదే ఈ సదస్సు యొక్క ఇతివృత్తంకాన్ఫరెన్స్ లో నాలుగు సెషన్స్ నిర్బహించబడినాయి. లాజిస్టిక్స్ యొక్క దృశ్యాన్ని మార్చడంపై ఒక సెషన్ జరిగింది. రెండవది అంతరాయం కలిగిన భౌగోళిక రాజకీయ వాతావరణంలో సరఫరా గొలుసును నిర్వహించడం; భవిష్యత్తును నావిగేట్ చేయడంపై మూడవది: అవకాశాలను స్వీకరించడం, అవస్థాపన అభివృద్ధి ద్వారా వాణిజ్యాన్ని సులభతరం చేయడంపై చివరి సెషన్ జరిగింది. పరిశ్రమలో మెరుగైన లాజిస్టిక్స్ నిర్వహణను సులభతరం చేయడంలో వినూత్న ఆలోచనలను పంచుకోవడానికి ఇది మల్టీడిసిప్లినరీ మెగా-కాన్ఫరెన్స్. శుక్రవారం ప్రపంచం 68 సంఘర్షణ ప్రాంతాలను కలిగి ఉంది, ఇది ఆందోళన కలిగించే గొప్ప కారణం అని ప్యానెల్ చర్చలో పాల్గొన్న ఒక ప్యానెలిస్ట్ అన్నారు భారతదేశం నలుమూలల నుండి 400 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.




## రియల్ మీ నార్జో 70 ప్రో 5జీ మార్కెట్‌లో విడుదల



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రియల్ మీ నార్జో 70 ప్రో 5జీ భారత దేశం మొదటి 50 ఎంపి సోనీ ఐఎంఎక్స్ 890 కెమెరాని ఆప్టికల్ ఇమేజ్ స్టేబులైజేషన్ (ఓఐఎస్)తో విభాగంలో మొదట విడుదల చేసింది. అది 120 హెచ్‌జెడ్ అల్ట్రా స్మూత్ ఎమోలెడ్ డిస్ప్లేతో, 67 డబ్ల్యూ సూపర్ విఓఓసితో, 5000 ఎంఎహెచ్ పెద్ద బ్యాటరీతో ఉంటుంది. ఇది భిన్నమైన ఫీచర్స్ అయిన ఎయిర్ గెస్చర్ ఫీచర్, 3డి కూలింగ్ సిస్టమ్‌తో ఉంటుంది. రియల్ మీ నార్జో 70 ప్రో 5జీ విభాగంలో మొదటి హారిజన్ గ్లాస్ డిజైన్‌ను మెరుగుపరుస్తుంది. అది రెండు ఆశ్చర్యపరిచే రంగులలో అనగా గ్లాస్ గ్రీన్ గ్లాస్ గోల్డ్ రంగుల్లో రెండు స్టోరేజ్ రకాలలో అనగా 19,999 రూపాయలకు 8జీబీ, 21,999 రూపాయలకు 256 జీబీ అందుబాటులో ఉంటాయి. మార్చి 19 సాయంత్రం 6 నుండి ఎర్లీ బరద అమ్మకం మొదలైంది. 22 మార్చి మధ్యాహ్నం 12 నుండి లైవ్ కమర్షియల్ అమ్మకం రియల్ మీ డాట్ కామ్, అమెజాన్ డాట్ ఇన్‌లో మొదలవుతుంది. కొనుగోలుదారులు రియల్ మీ నార్జో 70 ప్రో 5జీ (8జీబీ ప్లస్ 128 జీబీ) మీద 1000 రూపాయల తగ్గింపును బ్యాంక్ ఆఫర్లను పొందవచ్చని ప్రకటించింది. 2299 రూపాయల విలువగల ఉచిత టి 300 బడ్స్‌ను, 3 నెలలు ఎలాంటి ఈఎంఐ లేకుండా పొందవచ్చని పేర్కొంది. రియల్ మీ నార్జో 70 ప్రో 5జీ (8జీబీ ప్లస్ 256 జీబీ) కోసం కొనుగోలుదారులు 2000 తగ్గింపును బ్యాంక్ ఆఫర్స్ ద్వారా పొందవచ్చని తెలిపింది. వారు రియల్ మీ బడ్స్ టి 300 ను 2299 తగ్గింపుకు ఎలాంటి ఖర్చు లేని ఈఎంఐ ద్వారా పొందవచ్చు. హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ బ్యాంక్ కార్డ్స్ మీద బ్యాంక్ ఆఫర్స్ అందుబాటులో ఉంటాయి. సూచించిన 18,999 రూపాయల ధరలో 1000 రూపాయల బ్యాంక్ ఆఫర్ సైతం ప్రకటించింది.

## బెస్ట్ సెల్లర్ మెల్ట్స్‌ను ప్రారంభించిన పిజ్జా బ్రాండ్, పిజ్జా హట్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారతదేశంలో అత్యంత ఇష్టపడే, విశ్వసనీయమైన పిజ్జా బ్రాండ్ పిజ్జా హట్ తమ ప్రపంచ బెస్ట్ సెల్లర్ మెల్ట్స్‌ను ప్రారంభించింది. ఇది భారతీయ క్యూఎస్ఆర్ మార్కెట్‌లోకి కొత్త విభాగాన్ని తీసుకొస్తుంది. మెల్ట్స్ అనేది ఒక భిన్నమైన, సౌకర్యవంతమైన, సంతృప్తికరమైన భోజన ఎంపిక. ఇది వినియోగదారుల బిజీ జీవనశైలికి అనుగుణంగా ఉంటూ, ఎప్పుడైనా ఎక్కడైనా తినడానికి అనువైనదిగా ఉంటుంది. క్రిస్పీ, చీజీ ఇంకా లోడెడ్, ఆల్ న్యూ మెల్ట్స్, సన్నని, క్రిస్పీ క్రస్ట్‌లో ఫ్లేవర్‌ఫుల్ ఫిల్లింగ్‌లతో నిండి కరిగిన 100 శాతం మోజారెల్లా చీజ్, ఫ్లేవర్‌ఫుల్ సాస్ వేసి మడతపెట్టి బట్టరీ గ్లేజ్ పూసి, ప్రత్యేకమైన మసాలా చల్లి పరిపూర్ణంగా బేక్ చేయబడుతుంది. మెల్ట్స్ ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇప్పుడు భారతీయ రుచి ప్రాధాన్యతలకు అనుగుణంగా ఆరు ఆనందకరమైన మెల్ట్స్ వేరియంట్లు అందిస్తోంది. వెజ్ బార్బెక్యూ, చికెన్ బార్బెక్యూ, చీజీ చీజ్, చీజీ చీజ్ చికెన్, మ్యాజికల్ మఖ్నీ పనీర్, చికెన్ టిక్కా ఇంకా కీమా సుప్రీంతో తయారు చేయబడుతుంది. పిజ్జా హట్ ఇండియన్ సబ్కాంటినెంట్ మేనేజింగ్ డైరెక్టర్ మెర్రిల్ పెరేరా చెప్పారు.

## నారీ శక్తికి వందనం - ఈటల రాజేందర్

**మహిళలను సన్మానించిన మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ**



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం, కంటోన్మెంట్ అసెంబ్లీ పరిధిలోని పైగా కాలనీలో నిన్న మిట్ట మధ్యాహ్నం యూపీకి చెందిన ఇద్దరు యువకులు ఇంట్లో యజమాని లేరు అని తెలుసుకొని తపంచా, చాకుతో బెదిరించి దోపిడీ చేయాలని ప్రయత్నం చేస్తే.. తల్లి అమిత, కూతురు భవి దొంగలని నిలువరించి పోలీసులకు అప్పగించారు. ఈ నారీ శక్తికి వందనం. వీరి సాహసం, ధైర్యానికి మొక్కాలని ఇక్కడికి వచ్చి వీరిని సన్మానించడం జరిగింది. హైదరాబాద్ పోలీస్ కూడా వేగంగా స్పందించి పారిపోతున్న వారిని పట్టుకున్నారు. వారికి కూడా అభినందనలు. తెలంగాణ పోలీస్ అనేక విషయాల్లో నైపుణ్యం సంతరించుకున్న వారు. హైదరాబాద్ కస్మో పాలిటన్ సిటీ. అనేక రాష్ట్రాల వారు ఇక్కడ జీవిస్తున్నారు. పటిష్ట భద్రత ఉన్నా ఇలాంటివి జరగడం బాధాకరం. ప్రశాంతమైన ఈ కాలనీ చౌరస్తాలో వైన్ షాప్ ఓపెన్ చేశారు. అక్కడే ఓపెన్ బార్ లా పెట్టి తాగుతూ ఉండడం వల్ల మహిళలు నడవలేని పరిస్థితి ఉంది. వైన్ షాప్ దగ్గరే తాగే పద్ధతి బంద్ పెట్టాలని డిమాండ్ చేస్తున్న. దీనిమీద కంప్లయింట్ చేస్తాం. అలాగే కొంతమంది యువకులు ఇక్కడ ఆకతాయి పనులు చేస్తున్నారని కంప్లయింట్ చేస్తున్నారు. దానిని కూడా అరికట్టాలని కోరుతున్నాను. మా పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో వస్తుంది కాబట్టి భాధ్యత గల వ్యక్తిగా వీరికి భరోసా ఇవ్వడానికి వచ్చానన్నారు.

## సూక్ష్మపోషక లోపానికి వ్యతిరేకంగా అవగాహన, చర్య తీసుకోవడానికి సుప్రదిన్ వన్ నేషన్ 100% న్యూట్రిషన్ ప్రచారం




హైదరాబాద్,మేజర్ న్యూస్: భారతదేశంలోని బేయర్స్ కన్స్యూమర్ హెల్త్ డివిజన్‌కు చెందిన మల్టీవిటమిన్ సప్లిమెంట్ బ్రాండ్ సుప్రాడిన్, సూక్ష్మపోషకాల లోపం యొక్క విస్తృఎత సమస్యను పరిష్కరించడానికి వ్యూహాత్మక చర్యలో, బేయర్ యొక్క విస్తృఎతమైన మిషన్ 'హెల్త్ ఫర్ ఆల్, హంగ్‌హెల్త్'తో కలిసి ఎన్డీటీవీ తో జతకట్టింది. ఏదీ లేదు.' 'వన్ నేషన్ 100% న్యూట్రిషన్' పేరుతో ఈ సంచలనాత్మక కార్యక్రమం పూర్తి పోషకాహారం యొక్క ప్రాముఖ్యత గురించి విస్తృఎతంగా అవగాహన కల్పించడం మరియు వారి ఆరోగ్యంపై బాధ్యత వహించేలా వ్యక్తులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.

మంచి ఆరోగ్యం సంతృఎప్తికరమైన జీవితానికి పునాది అనే నమ్మకాన్ని బలపరుస్తుంది. మేము ఈ ప్రయాణాన్ని ప్రారంభించడం మరియు సూక్ష్మపోషకాల లోపం యొక్క క్లిష్టమైన సమస్యను దృఎష్టిలో ఉంచుకోవడం పట్ల సంతోషిస్తున్నాము. కేవలం ప్రచారం కాదు; ఇది ప్రతి ఒక్కరికీ మెరుగైన ఆరోగ్యం మరియు చైతన్యం కోసం ఒక ఉద్యమం. పౌష్టికాహారం పట్ల సమగ్రమైన విధానాన్ని అనుసరించేలా ప్రజలను ప్రోత్సహించడం ద్వారా, ప్రతి ఒక్క భారతీయుడిని 100% పోషకాహారం లక్ష్యం దిశగా తీసుకెళ్లేందుకు మేం దోహదపడగలమని మేము విశ్వసిస్తున్నాము అని బేయర్ కన్స్యూమర్ హెల్త్ డివిజన్, ఇండియా కంట్రీ హెడ్, సందీప్ వర్మ అన్నారు.

సెంటర్ ఫర్ డైటరీ కౌన్సెలింగ్ వ్యవస్థాపకుడు, క్లినికల్ న్యూట్రిషనిస్ట్ డాక్టర్ ఇషి ఖోస్లా ఈ సమస్య యొక్క తీవ్రతను నొక్కిచెప్పారు, భారతదేశంలో, 50 నుండి 60% మంది మహిళలు మరియు పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నారు, ఇది తరచుగా సూక్ష్మపోషకాల లోపాలు, వావుతో ముడిపడి ఉంటుంది-ఇది ప్రారంభ స్థానం అనేక వ్యాధులు. ఒక ముఖ్య పరిష్కారం మంచి ఆహారంలో ఉంది, ఇది మొత్తం ఆరోగ్యానికి అవసరం. మానసిక శ్రేయస్సు కూడా చాలా ముఖ్యమైనది, ఎందుకంటే ఇది ఆరోగ్యకరమైన ప్రేగులకు దోహదం చేస్తుంది. భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ తన అంతర్దృఎష్టులను పంచుకుంది, మీ ఆహారంలో తగిన పోషకాహారం మరియు సరైన సమతుల్యతను కాపాడుకోవడం చాలా కీలకం. ప్రతి ఒక్కరి శరీరాలు భిన్నంగా ఉంటాయి కాబట్టి తెలివిగా సప్లిమెంట్‌లను ఎంచుకోవడంలో సమయాన్ని వెచ్చించడం ముఖ్యం.

## వేసవి కార్యాచరణపై పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ సమీక్ష

- ఇక నుంచి రాత్రి వేళల్లోనూ ట్యాంకర్ల డెలివరీలు
- అదనపు ట్యాంకర్లు, డ్రైవర్ల ఏర్పాటు
- నైట్ షిఫ్ట్‌లో పనిచేసేందుకు సిబ్బంది, పర్యవేక్షణకు ఇన్ ఛార్జి నియామకం
- ట్యాంకర్ బుకింగ్ తగ్గించుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి వేసవి కార్యాచరణపై పురపాలక, పట్టణాభివృఎద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ సమీక్ష నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ సమీక్షా సమావేశానికి ఎండీ సుదర్శన్ రెడ్డితో పాటు డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి నెలలోనే భూగర్భ జలాలు అడుగంటిపోయిన కారణంగానే జలమండలి ట్యాంకర్లకు డిమాండ్ పెరిగిందన్నారు. అంతే తప్ప.. నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. నగరంలోని ప్రధానంగా 4 డివిజన్లలో (డివిజన్- 15, 6, 9, 18) ట్యాంకర్ల డిమాండ్ బాగా ఉందని.. మొత్తం బుకింగ్స్ లో 73 శాతం ఇక్కడి నుంచే వస్తున్నట్లు గుర్తించామన్నారు.

గతేడాది ఇదే నెల సరఫరా చేసిన నీరు కంటే.. ఈ ఏడాది అదనంగా మరో 10 ఎంజీడీల నీరు సరఫరా చేసినట్లు వెల్లడించారు. ఈ ఏప్రిల్ నాటికి అదనంగా మరో 12 ఎంజీడీల జలాలు సరఫరా చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

**★రాత్రి వేళల్లోనూ సరఫరా!** డిమాండ్ ను తట్టుకునేందుకు వీలుగా.. ఇక నుంచి రాత్రి సమయాల్లోనూ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో పనిచేసేందుకు సిబ్బందిని సమకూర్చుకోవాలన్నారు. అదనపు షిఫ్ట్ వేసి.. నీరు సరఫరా చేసే ఏర్పాట్లు చేయాలన్నారు. పగటి వేళల్లో గృఎహ అవసరాలకు.. రాత్రి వేళ కమర్షియల్ అవసరాలకు ట్యాంకర్లను డెలివరీ చేయడానికి నిర్ణయించినట్లు తెలిపారు.

**★షిఫ్ట్ ఇన్ ఛార్జిల నియామకం:** రాత్రి సమయాల్లో ట్యాంకర్ల సరఫరా పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా షిఫ్ట్ అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు. వీరు.. వినియోగదారుల నుంచి వచ్చే డిమాండ్, సరఫరా తదితర సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో పనిచేసి పర్యవేక్షిస్తారు.

వేసవి కార్యాచరణ అమలు కోసం డివిజన్ కి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించాలని ఆదేశించారు. వీరు.. వినియోగదారుల డిమాండ్, నీటి సరఫరా, తగినన్ని ట్యాంకర్లు, డ్రైవర్లు తదితర అంశాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించి.. ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వాలన్నారు. రంజాన్ సీజన్ నడుస్తున్నందున.. మసీదులు, పరిసర ప్రాంతాల్లో నీటి సరఫరాలో ఇబ్బందుకు కలగకుండా చూడాలన్నారు.

**అదనపు ట్యాంకర్లు, డ్రైవర్లు..:** వినియోగదారుల నుంచి వస్తున్న డిమాండ్ ను తీర్చేందుకు.. ట్యాంకర్లు, డ్రైవర్ల సంఖ్య పెంచుకోవాలన్నారు. అవసరమైతే అదనపు ట్యాంకర్లను కూడా వినియోగించుకోవాలని సూచించారు. ఇందుకోసం ట్యాంకర్ల అసోసియేషన్ తో మాట్లాడాలన్నారు. నైట్ షిఫ్ట్ కోసం డ్రైవర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ట్యాంకర్లకు అనుగుణంగా, రాత్రి సమయాల్లో నడిపేందుకు వీలుగా.. అదనంగా డ్రైవర్లను కూడా నియమించుకోవాలన్నారు.

**కమర్షియల్ ప్రాంతాల్లో..** బాగా డిమాండ్ ఉన్న కమర్షియల్ ప్రాంతాల సంఘాలు, ప్రజలతో అధికారులు సమావేశం ఏర్పాటు చేసి వారితో మాట్లాడాలన్నారు. వారి అవసరాల్ని బట్టి సొంత ట్యాంకర్ తెచ్చుకున్నా.. వారికి నీరు సరఫరా చేస్తామని వివరించారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఈ ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో నీటి సరఫరా చేయాలన్నారు. ఒకవేళ అత్యవసర పరిస్థితులుంటే.. సొంత ట్యాంకర్ తెచ్చుకుంటే నీళ్లు ఇస్తామని తెలిపారు.

**ట్యాంకర్ డిమాండ్, సరళి .** జలమండలి పరిధిలో దాదాపు 580 కి పైగా ట్యాంకర్లున్నాయి. వీటి ద్వారా ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు.. రెండు షిఫ్టుల్లో ప్రజలకు నీరు సరఫరా జరుగుతోంది. ఈ మధ్య కాలంలో వినియోగదారుల నుంచి డిమాండ్ పెరిగింది. ముఖ్యంగా డివిజన్ - 15, 6, 9, 18 లలో భారీ డిమాండ్ ఏర్పడింది. రోజూ బుక్ అయ్యే ట్యాంకర్లలో అధిక శాతం ఇక్కడి నుంచి వస్తున్నాయి. **డివిజన్ల వారీగా వివరాలు (ఫిబ్రవరి నెల):** 1. డివిజన్ - : 6292 మంది వినియోగదారులు.. 26,285 ట్యాంకర్లను బుక్ చేసుకున్నారు. 2. డివిజన్ - : 4211 మంది వినియోగదారులు.. 16,209 ట్యాంకర్లను బుక్ చేసుకున్నారు. 3. డివిజన్ - : 2633 మంది వినియోగదారులు.. 10,727 ట్యాంకర్లను బుక్ చేసుకున్నారు. 4. డివిజన్ - : 1525 మంది వినియోగదారులు.. 5,262 ట్యాంకర్లను బుక్ చేసుకున్నారు. 5. డివిజన్ - : 735 మంది వినియోగదారులు.. 4,723 ట్యాంకర్లను బుక్ చేసుకున్నారు. (మార్చి 21 నాటికి): 1. డివిజన్ -: 7396 మంది వినియోగదారులు.. 23,322 ట్యాంకర్లను బుక్ చేసుకున్నారు. 2. డివిజన్ - : 5484 మంది వినియోగదారులు.. 17,232 ట్యాంకర్లను బుక్ చేసుకున్నారు. 3. డివిజన్ - : 3246 మంది వినియోగదారులు.. 10,711 ట్యాంకర్లను బుక్ చేసుకున్నారు. 4. డివిజన్ - : 1964 మంది వినియోగదారులు.. 5,002 ట్యాంకర్లను బుక్ చేసుకున్నారు. 5. డివిజన్ - : 825 మంది వినియోగదారులు.. 4,830 ట్యాంకర్లను బుక్ చేసుకున్నారు.ఓవరాల్ గా 24 డివిజన్లలో ట్యాంకర్ డిమాండ్ 73 శాతం 6 డివిజన్ల నుంచే వస్తుంది. అందులో.. 35 శాతం పటాన్ చెరు, శేరిలింగంపల్లి (డివిజన్-), 22 శాతం ఎస్.ఆర్.నగర్ (డివిజన్ - ), 14 శాతం కూకట్ పల్లి (డివిజన్ - ), 7 శాతం మణికొండ (డివిజన్ - ), 6 శాతం నిజాంపేట్ (డివిజన్ - ) డిమాండ్ ఏర్పడుతుంది. ఈ డిమాండ్ కు అనుగుణంగా నీరు సరఫరా చేయడానికి అదనంగా మరిన్ని ట్యాంకర్లు సమకూర్చుకోనుంది. దీంతోపాటు అదనంగా రాత్రి సమయాల్లో మరో షిఫ్ట్ ద్వారా సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ట్యాంకర్ సరఫరాలో రాత్రి వేళల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉండటంతో.. ఈ సమయంలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా నిలిచిపోవడం, పగటి సమయంలోనూ ఆయా ప్రాంతాల్లో వాహనాల రద్దీ కారణంగా డెలివరీ ఆలస్యం కావడం జరుగుతుంది. దీంతో ట్రిప్పుల సంఖ్య తగ్గుముఖం పడుతోంది. మరి కొన్ని ప్రాంతాల్లో వీధుల్లో ఇరువైపులా వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. దీంతో వాటర్ ట్యాంకర్ వెళ్లే వీలు లేకపోవడంతో అనుకున్న సమయానికి డెలివరీ ఆలస్యమవుతోంది.ఈ సమీక్షలో ఎండీ సుదర్శన్ రెడ్డి, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్-2 స్వామి, సీజీఎంలు, జీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశమంతటా సరసమైన విద్యకు సులభమైన మార్గం




హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో ఎడ్యుకేషన్ ఫైనాన్స్ రంగానికి సంబంధించి గణనీయమైన పరిణామం చోటుచేసుకుంది. ఇండియన్ స్కూల్ ఫైనాన్స్ కంపెనీ స్కూల్ పోర్ట్ ఫోలియోను కొనుగోలు ప్రక్రియను విజయ వంతంగా పూర్తి చేసినట్లు ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్‌బిఎఫ్‌సి) అయిన వర్తన ఫైనాన్స్ ప్రకటించింది. వర్తన ఫైనాన్స్ అనేది సరసమైన ధరలో ప్రైవేట్ పాఠశాలలు, విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించడానికి రుణాలు అందించే సంస్థ. ఈ లావాదేవీ ఐ.ఎస్.ఎఫ్.సి నుండి వర్తనకు అందరి దృఎష్టిని అర్థవంతంగా తరలించడాన్ని, అదే విధంగా ఈ రంగంలో కీలకమైన మలుపును సూచిస్తుంది. ఇది సంస్థ నిబద్ధత వారసత్వాన్ని, భారతదేశంలో సరసమైన విద్య యొక్క భవిష్యత్తు కోసం దానికి గల దృఎష్టిని తెలియజేస్తుంది. ఈ సందర్భంగా వర్తన సీ.ఈ.ఓ. సహ వ్యవస్థాపకుడు స్టీవ్ హార్డ్ గ్రేవ్, ఐ.ఎస్.ఎఫ్.సి సీ.ఈ.ఓ. సందీప్ విర్ఖారే ఈ విక్రయం గురించి బాబ్ పట్టిలో మాట్లాడుతూ, ఐ.ఎస్.ఎఫ్.సి గొప్ప వారసత్వాన్ని వర్తనతో కలపడం వల్ల భారతదేశంలో ఎడ్యుకేషన్ ఫైనాన్స్ రంగంలో సాధించగలిగే వాటిని మరెన్నో రెట్లు పెంచవచ్చు. భవిష్యత్తు తరాల వారు అర్హత పొందిన విద్యను పొందగలరనేందుకు ఇది వీలు కల్పిస్తుంది. ఐ.ఎస్.ఎఫ్.సి ద్వారా, మేం 15 సంవత్స రాలలో తక్కువ ఆదాయ కుటుంబాల నుండి 5 మిలియన్ల పిల్లలకు మద్దతునిచ్చాము, ఇది ప్రధాన స్రవంతి వాణిజ్య రుణదాతలు ఈ విభాగం విలువను గుర్తించడానికి దారితీసిన ఉద్యమాన్ని ప్రేరేపించింది. మా ఫౌండేషన్ లక్ష్యం నెరవే రింది. ఐ.ఎస్.ఎఫ్.సి కోవిడ్ సమయంలోనూ విజయవంతంగా ముందుకెళ్లింది. ఈ పాఠశాలల్లోని పిల్లల కుటుంబాల ఉత్తమ ప్రయోజనాలకు ఏది ఉపయోగపడుతుందనే దాని గురించి మా పరిగణన పరిపక్వతను మా ఎంపిక ప్రతిబిం బిస్తుంది. ఈ విక్రయం ఓ లావాదేవీ కంటే ఎక్కువ. మార్కెట్ అవసరం, నడిపించే వ్యక్తులు మరియు స్పష్టమైన దృఎష్టితో అనుగుణ్యం చేయబడినప్పుడు మూలధనం ఎలా రూపాంతరం చెందుతుందో మాత్రమే కాకుండా, మిషన్‌ను ముందుకు తీసుకెళ్లడానికి ఉత్తమంగా సరిపోయే ఇతరులకు సారథ్యాన్ని ఎప్పుడు అందించాలో కూడా ఇది తెలియ జేస్తుంది ఈ విక్రయం కేవలం ఆస్తుల మార్పిడి మాత్రమే కాదు; భారతదేశంలో సరసమైన విద్య అభివృఎద్ధిని ముందుకు తీసుకెళ్లే ఐ.ఎస్.ఎఫ్.సి మిషన్‌ను ముందుకు తీసుకెళ్లడానికి వర్తన మంచి స్థానంలో ఉండటంతో ఇది సారథ్యం యొక్క హృఎద యపూర్వక బదిలీని సూచిస్తుంది. రెండు సంస్థల ఉమ్మడి బలాలు, భాగస్వామ్య అంకితభావం ఒక ఆశాజనక భవిష్యత్తుకు వేదికను నిర్దేశించాయి, చివరికి ఇది దేశంలో విద్యా రంగం అభివృఎద్ధికి దోహదపడింది. అని అన్నారు.

## కొలెస్ట్రాల్ సఫాయిూ కా స్పెషలిస్ట్ ప్రచారాన్ని ప్రారంభించిన ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్




హైదరాబాద్ మేజర్ న్యూస్ : జెమిని ఎడిబుల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్, తమ ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్‌పై కొలెస్ట్రాల్ సఫాయిూ కా స్పెషలిస్ట్ పేరుతో ప్రచారాన్ని ప్రారంభించింది. లోపల నుండి కొలెస్ట్రాల్‌ను తొలగించటంలో సహాయపడే రైస్ బ్రాన్ ఆయిల్‌ను స్వీకరించేలా వ్యక్తులకు అవగాహన కల్పించడానికి ఇది వారి కొనసాగుతున్న ప్రచార సిరీస్ 'రైస్ బ్రాన్ ఆయిల్ కరే అందర్ సే సఫాయ్' (రైస్ బ్రాన్ ఆయిల్ లోపల నుండి శుభ్రపరుస్తుంది) లో రెండవ ప్రకటన. ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్‌లో 10,000+ పార్ట్స్ పర్ మిలియన్ ఒరైజనాల్‌తో పాటు సహజ యాంటీ ఆక్సిడెంట్లు అయిన టోకోఫెరోల్ మరియు టోకోట్రినాల్స్ వంటి పదార్థాలు ఉన్నందున ప్రతిరోజూ వంట కోసం ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్‌ని ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియజేయడం ఈ ప్రచారం లక్ష్యం. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి మరియు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను సమర్థవంతంగా తగ్గించడంతోపాటు మంచి కొలెస్ట్రాల్ పెరుగుదలను చురుకుగా ప్రోత్సహిస్తాయి, వినియోగదారులకు వారి శ్రేయస్సును పెంచడానికి ఒక మార్గాన్ని అందిస్తాయి. ఈ ప్రచారం 'జమీ హుయి చిక్నయి కో సాఫ్ కర్నే కే లియే హమ్ స్పెషలిస్ట్ కో బులాతే హై' (వంటగది చిమ్నీ నుండి మొండి మరకలను శుభ్రం చేయడానికి మేము నిపుణులను పిలుస్తాము) యొక్క ప్రధాన సందేశం చుట్టూ తిరుగుతుంది, ఈ సందర్భంగా జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్‌లో సేల్స్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి. చంద్ర శేఖర రెడ్డి మాట్లాడుతూ, రైస్ బ్రాన్ ఆయిల్ అనేది ఆరోగ్య స్పృఎహ కలిగిన వినియోగదారులకు విశ్వసనీయమైన ఎంపిక. ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ 10000+ కంటే ఎక్కువ ఒరైజనాల్‌తో , చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం మరియు మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడం ద్వారా గుండె ఆరోగ్యానికి చురుగ్గా మద్దతునిస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ను శుభ్రం చేయడంలో సహాయపడే రైస్ బ్రాన్ ఆయిల్‌తో రోజువారీ ఆహారాన్ని వండడం యొక్క ప్రాముఖ్యతను కస్టమర్‌లకు అర్థం చేసుకోవడానికి ఈ ప్రచారం 'కొలెస్ట్రాల్ సఫాయ్ కా స్పెషలిస్ట్ ', రూపొందించబడింది. ఈ ప్రచారం ద్వారా, ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ ఆరోగ్యంగా ఉండటానికి రైస్ బ్రాన్ ఆయిల్‌లో వండిన ఆహారాన్ని తినవలసిన అవసరాన్ని బలపరుస్తుంది... అని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరూ సైనికుల్లా పని చేయాలి

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పార్లమెంటు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని గన్ పార్క్ ఏరియా లోని జయలక్ష్మి గార్డెన్స్ లో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి గారి అధ్యక్షతన, మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంఛార్జ్, రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు ముఖ్య అతిథిగా నిర్వహించడం జరిగింది .ఈ సమావేశంలో పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జ్ లు మైనంపల్లి హన్మంత రావు, బండి రమేష్, తోటకూర వజ్రేష్ యాదవ్, కొలన్ హన్మంత రెడ్డి, పరమేశ్వర రెడ్డి, వెన్నెల, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం ,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు. ఈ



సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రజా ప్రభుత్వ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లి మనమందరం గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సోదరులు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చేయాల్సిన భాద్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని, అందుకే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ ముందుకు సాగుతోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం అందరం కష్టపడి ప్రజల కోసం పని చేసే ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

## నీరు తరిగే నిధి-పదిలపర్చుకోవడం మన విధి -డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. జె. వెంకటి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రపంచ నీటి దినోత్సవంను పురస్కరించుకుని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వాటర్ డే ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎం. అండ్ హెచ్..ఓ. డా.జె. వెంకటి పాల్గొని ప్రసంగిస్తూ నీరు తరగని నిధి అని,నీటిని పదిలపర్చుకోవడం మన విధిఅని, ప్రజలకు నీటి ఏద్దడి వల్ల వచ్చే దుష్పరిణామాలను వివరించాలని, వైద్యాధికారులను,సిబ్బందిని కోరారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవడం, ఇంటిలోని నల్లాలను ఆపు చేయడం,పైపుల లీకెజీలకు వెంటనే మరమ్మతులను చేయడంద్వారా నీటి వృర్థాన్ని ఆపి వేయడం,వంట గదినుంచి వచ్చే వృధా నీటినిద్వారా పెరటి మొక్కలను పెంచడం,వర్షపునీటిని నిలువచేసి అవసరాలకు వాడుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మొక్కలను పెంచడం వంటి చర్యలు చేపట్టడంద్వారా భావితరాలకు జల వనరులను అందించవచ్చని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డా. పద్మజ,డా. రేవతి, డెమో శ్రీనివాస్‌రావు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి-జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం కలె క్టరేట్ నిర్వహణపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి,సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కలెక్టరేట్‌లోని అన్ని విభాగాలు తమ తమ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జిల్లా అధికారులు ప్రతి రోజు తమ కార్యాలయ గదులు,ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, కలెక్టరేట్ ఏంట్రన్స్ గేట్‌వద్ద నీరు నిల్వ ఉండకుండా చూడాలని,వాహనాలు క్రమ పద్ధతిలో ఉంచాలని, కలెక్టరేట్‌లో 4గురు హోమ్ గార్డ్‌లను నియమించి కలక్టరేట్‌ను నిరంతరం పర్యవేక్షించేలా చూడాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఈ. వెంకటాచారి, ఏ.ఓ. సదానందం, సి.పి.ఓ. సురేందర్, వయోజన విద్యా డిప్యూటీ డైరెక్టర్ నాగలక్ష్మి,



బి.సి. అధికారి జి. ఆశన్న, కేశవులు, కె. రమేష్, ఈ.ఈ. నర్సింహారావు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ విస్తరణలో చేపట్టవల్సిన పనులపై పూర్తి సమాచారం ఇవ్వాలి-జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃపంజాగుట్టలోని నిమ్స్ ఆసుపత్రిలో నిమ్స్ విస్తరణ ప్రాజెక్టులో చేపడుతున్న పనుల అంచనాల వివరాలు,పనుల పురోగతిపై శుక్రవారం హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నిమ్స్ విస్తరణ ప్రాజెక్టులో చేపడుతున్న పనులకు సంబంధించి పూర్తిస్థాయి అంచనాలను పూర్తిచేసి రిపోర్టుతో బుధవారం రోజున జరుగనున్న సమావేశానికి రావాలని ఆర్. అండ్ బి. అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నిమ్స్ డైరెక్టర్ డా. బీరప్ప,డా. శాంతి వీర్, డా. సల్మాన్, ఈ.ఈ. ఆర్. అండ్ బి. తహసిల్లార్,ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ బోరు సీజ్

'సూర్య' కథనానికి స్పందన

'మేజర్‌న్యూస్' ప్రత్యేక వార్తకు కదిలిన అధికార యంత్రాంగం



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్ ఇ' బ్లాకులో గురువారం అనుమతులు లేకుండా ఓ వ్యక్తి నిబంధనలు బేఖాతరు చేసి వేసిన అక్రమ బోరును అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. నియోజకవర్గంలో ఇటీవల అక్రమ బోరు బావుల తవ్వకాలు ముమ్మరంగా సాగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజల నుంచి వచ్చిన పిర్యాదుల నేపథ్యంలో 'సూర్య' దినపత్రిక ఈ విషయాన్ని ప్రత్యేక కథనంగా శుక్రవారం సిటీ టాబ్లాయిడ్ మొదటి పేజీలో ప్రచురించింది. 'ఇష్టారాజ్యంగా బోర్లు...వాల్టా చట్టానికి తూట్లు' అనే శీర్షికతో ప్రముఖంగా అన్ని విషయాలను కూలంకషంగా ప్రచురించింది. దీంతో అధికారులు హుటాహుటిన స్పందించి మధురానగర్‌లోని అక్రమ బోరును శుక్రవారం సీజ్ చేశారు. ఖైరతాబాద్ తహసీల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ విజయ్‌కుమార్ సంబంధిత సిబ్బందితో కలిసి వచ్చి ఇక్కడి అక్రమ బోరును సీజ్ చేశారు. ఇదే క్రమంలో నియోజకవర్గంలో మరికొన్ని అక్రమ బోర్లను కూడా సీజ్ చేసినట్లు ఆర్ఐ తెలిపారు. నిబంధనలు అతిక్రమించి అక్రమంగా బోర్లు వేస్తే వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టేది లేదని, చ ట్టం ముందు అందరూ సమానమేనని ఈ సందర్భంగా ఆర్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కాగా మధురానగర్‌నగర్‌లో అక్రమ బోరును సీజ్ చేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం సంతోషించదగ్గ విషయమని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ విషయంలో అక్రమాలను వెలికి తీసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన 'సూర్య' దినపత్రిక కృషిని ఈ సందర్భంగా వారు అభినందించారు.

## మైసిగండి అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర బీసీ దళ్ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ రూబిన్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి ప్రాంతానికి చెందిన తెలంగాణ రాష్ట్ర బీసీ దళ్ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ రూబిన్ గౌడ్ తన మిత్రులతో కలిసి శుక్రవారం మైసిగండి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఈ కారణంగా తాను కాంగ్రెస్ పార్టీలో చేరనునట్లు స్పష్టం చేశారు. కూకట్ పల్లి , శేరిలింగంపల్లి చెందిన యువ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున పార్టీలో చేరనున్నట్టు తెలియజేశారు.